RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 109 మంగళవారం, ఆగష్టు 12, 2025 , పేజీలు - 8 వెల : 3/-




# ఎంపీల కొత్త ఇళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ ఎంపీల కోసం కొత్తగా నిర్మించిన 184 ఇళ్లను సోమవారం ప్రారంభించారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గంలో వీటిని నిర్మించారు. మొత్తం నాలుగు టవర్స్‌లో ఈ ఇళ్ల నిర్మాణం జరిగింది. ఆ నాలుగు టవర్లకు క్రిష్ణ, గోదావరి, కోసి, హూగ్లీ నదుల పేర్లు పెట్టారు. ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ టవర్స్ పరిసర ప్రాంతంలో ఓ సిందూర మొక్కను నాటారు. ఇళ్ల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కూలీలతో ఆయన ముచ్చటించారు.ఆయన మాట్లాడుతూ.. 'పార్లమెంట్‌లో నా సహచరులైన వారి కోసం నిర్మించిన నివాస సముదాయాన్ని ప్రారంభించే అదృష్టం ఈ రోజు నాకు లభించింది. ఈ నాలుగు టవర్లకు భారతదేశంలోని నాలుగు మహానదులు కృష్ణా, గోదావరి, కోసి, హూగ్లీ పేర్లు పెట్టారు. కొంతమందికి 'కోసి' అనే పేరు పెట్టడం ఇబ్బందిగా అనిపించవచ్చు. వాళ్లు దానిని ఒక నదిగా కాకుండా, బీహార్ ఎన్నికల కోణంలో చూసే అవకాశముంది. కొత్త ఇళ్లలో మన ఎంపీలకు ఎలాంటి సమస్య ఉండదు.వాళ్ల పని మీద ఎక్కువ ఫోకస్ చేసే అవకాశం ఉంటుంది. ఈ బహుళ అంతస్తుల సముదాయంలో 184 మంది ఎంపీలు కలిసి ఉండొచ్చు. నేను ముందుగానే చెప్పినట్లు.. కొన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు అద్దె భవనాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. వాటి అద్దెలకే ప్రతీ ఏటా ప్రభుత్వానికి 1500 కోట్లు ఖర్చు అవుతోంది. ఎంపీల ఇంటి అద్దెకు కూడా భారీగానే ఖర్చు అవుతోంది. 2014 నుంచి ఇప్పటి వరకు మేము 350 ఎంపీల ఇళ్లను నిర్మించాము' అని అన్నారు.

# రేవంత్‌పై దాఖలైన అట్రాసిటీ

## కేసులో పిటీషనర్‌కు సుప్రీం చురకలు



**హైదరాబాద్, ఆగస్టు11:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దాఖలు చేసిన పిటీషనర్ పెద్దిరాజుపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. హైకోర్టు న్యాయమూర్తి మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటీషనర్ పెద్దిరాజును హెచ్చరించింది.రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో కొట్టేసింది తెలంగాణ హైకోర్టు. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కి బదిలీ చేయాలని సుప్రీంలో ట్రాన్స్‌ఫర్ పిటీషన్ దాఖలు చేశారు పెద్దిరాజు. హైకోర్టు న్యాయమూర్తిపైనా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు పిటీషనర్ పెద్ది రాజు. పిటీషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజులపై ఆగ్రహం వ్యక్తం చేసింది సుప్రీం ధర్మాసనం. హైకోర్టు న్యాయ మూర్తి మౌసమి భట్టాచార్యకు వెంటనే క్షమా పణలు చెప్పాలని సీజేఐ బీఆర్ గవాయ్ ధర్మా సనం తెలిపింది. తదుపరి విచారణ నాలుగు వారాలకుసుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

## పార్టీ విలీనంపై కేసీఆర్

# అత్యవసర సమావేశం



**సంగారెడ్డి, ఆగస్ట్ 11:** ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన సమావేశమ య్యారు.ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్ హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు సమాచారం.రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభు త్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు విచారించిన ఈ కమిషన్.. ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

## వేలల్లో మెడికల్ సీట్లు ఖాళీ



**హైదరాబాద్:** వైద్య విద్యను కేంద్రంలోని బీజేపీ సర్కారు గాలికొదిలేసింది. ఏటికేడు దేశవ్యాప్తంగా వేలల్లో మిగిలిపోతున్న మెడికల్ సీట్లే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. గత నాలుగేండ్ల నుంచి దేశవ్యాప్తంగా మెడికల్ సీట్లు వేల సంఖ్యలో ఖాళీగా మిగిలిపోతున్నాయి. ఈ వివరాలను పార్లమెంట్‌లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ వెల్లడించారు. ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ ఎంపీ పుట్ట మహేశ్‌కుమార్ అడిగిన ప్రశ్నకు ఆమె నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) పొందుపర్చిన వివరాల ఆధారంగా సమాధానం చెప్పారు.

## లోక్‌సభలో రెండు కీలక

# బిల్లులకు ఆమోదం



**ఢిల్లీ:** లోక్‌సభ కీలక నిర్ణయం తీసుకుంది. లోక్‌సభలో ప్రవేశపెట్టిన రెండు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా ఉత్తర్వులు జారీ చేశారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన యాంటీ డోపింగ్, స్పోర్ట్స్ బిల్లులపై చర్చల అనంతరం బిల్లులకు ఆమోదం తెలిపింది.

# మరోసారి సీఎం రేవంత్‌ను

## టార్గెట్ చేసిన :ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**హైదరాబాద్:** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా.. రేవంత్ రెడ్డిపై విరుచకపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారని మండిపడ్డారు.తనకు మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాజగోపాల్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవిపై హైకమాండ్ మాట ఇచ్చిన విషయం సహా.. కొందరు అడ్డుకుంటున్నారనే వాస్తవాలను భట్టి బయటపెట్టారని చెప్పారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదన్నారు. ప్రజలుకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయా లని, అవినీతి రహిత పాలన అందిం చాలని కోరుతున్నానని పేర్కొన్నారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నానట్లు స్పష్టం చేశారు.

## రాహుల్, ప్రియాంకగాంధీ

# అరెస్టు





**ఢిల్లీ:** బిహార్‌లో చేపట్టిన (ఎస్ ఐఆర్)ను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, ఇకనైనా ఓట్ల చోరీ జరగకుండా చూడాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. బిహార్?లో చేసిన ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐఆర్)ను నిరసిస్తూ చేపట్టిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, శరద్? పవార్? సహా ప్రతిపక్ష ఎంపీలు పాల్గొన్నారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద నిరసన ప్రారంభించే ముందు, వారంతా జాతీయ గీతాన్ని ఆలపించారు. అయితే ర్యాలీగా వెళ్తున్న వీళ్లను ట్రాన్స్?పోర్ట్ భవన్? వద్ద పోలీసులు అడ్డగించారు. విపక్ష నేతల ర్యాలీకి ఎలాంటి అనుమతి లేదని ఢిల్లీ పోలీసులు చెప్పారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. 'ఎస్ఐఆర్' 'ఓట్? చోరీ' ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని విపక్ష నేతలు నినాదాలు చేశారు.పోలీసుల అదుపులో రాహుల్, ప్రియాంక గాంధీ నిరసన ర్యాలీకి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ, సంజయ్ రౌత్, సాగరికా ఘోస్? సహా పలువురు విపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.బారికేడ్లు ఎక్కి నిరసనఈ ర్యాలీలో పాల్గొన్నవారిలో టీఆర్ బాలు(డీఎంకే), సంజయ్ రౌత్ (శివసేన-యూబీటీ), డెరెక్ ఓబ్రియాన్ (టీఎంసీ), కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, అఖిలేశ్ యాదవ్ (సమాజ్ వాదీ) సహా ఆర్జేడీ, వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొన్నారు. టీఎంసీ ఎంపీలు మహువా మొయిత్రా, సుష్మితా సేన్ అఖిలేశ్ యాదవ్ బారికేడ్లను ఎక్కి ఎస్ఐఆర్‌ను వెనక్కు తీసుకోవాలని, ఓట్ల చోరీని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ, పోస్టర్లు పట్టుకుని నినాదాలు చేశారు. కొందరు ఎంపీలు "ఎస్?ఐఆర్ ం ఓట్ల చోరీ ప్రజాస్వామ్యం కూనీ" అనే బ్యానర్లు పట్టుకుని నిరసన తెలిపారు. ఈసీ, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంతో కలిసి ఓట్ల చోరీకి పాల్పడిందంటూ ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ గతంలో ఇలాంటి ఆరోపణలు చేయగా, వాటిని ఈసీ తిరస్కరించిన విషయం తెలిసిందే. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి బిహార్ ఎస్ఐఆర్‌పై చర్చించాలని విపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. దీనితో రెండు సభలు తరచూ వాయిదా పడుతూనే వస్తున్నాయి. కేవలం ఆపరేషన్ సిందూర్‌పై కొంత మేర మాత్రమే చర్చ జరిగింది. మిగతా పార్లమెంట్ కార్యకలాపాలు అన్నీ స్తంభించి పోయాయి.

## 18 ఏళ్లు నిండిన వారికి తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్

# ఆగస్ట్ 13 వరకు అవకాశం



**హైదరాబాద్:** తెలంగాణ సర్కార్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తోంది. ముఖ్యంగా రైతులపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది ప్రభుత్వం. రైతు భరోసా, రైతు బీమా, పసల్ బీమా యోజన వంటి పథకాలు అమలు చేస్తోంది. అయితే రైతులకు పంట పెట్టుబడి సాయంలో ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో రైతు భరోసా నిధులు విడుదల చేసింది. ప్రభుత్వం రైతు బీమా పథకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మకమైన పథకాల్లో ఒకటైన 'రైతు బీమా'కు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువు ఆగస్ట్ 13. ఈలోగా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం రైతులకు సూచించింది. కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు, అలాగే గతంలో పాస్ బుక్ ఉన్నప్పటికీ ఈ స్కీమ్‌లో చేరని వారికి కూడా అవకాశం ఇస్తోంది. ఆగస్ట్ 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వ్యవసాయ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 76 లక్షల మందికి పైగా పట్టాదారు పాస్ బుక్ ఉన్న రైతులు ఉన్నారు.

## జేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందాలు

# మంత్రి శ్రీధర్ బాబు హాట్ కామెంట్స్



**కరీంనగర్ జిల్లా ఆగస్టు11:** మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని క్లారిటీ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫేస్టోలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు.(సోమవారం) మంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## కాగ్ నివేదికతో రేవంత్ ప్రభుత్వం

# అసమర్ధత బయటపడింది



**హైదరాబాద్, ఆగస్టు11:** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామా రావు ఆరోపణలు చేశారు. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కాని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టించిందని విమర్శించారు. కాగ్ నివేదికతో రేవంత్ ప్రభుత్వ అసమర్థత మరోసారి బయటపడిందని ఎద్దేవా చేశారు. ఇవాళ(సోమవారం) ఓ ప్రకటన విడుదల చేశారు మాజీ మంత్రి కేటీఆర్.ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుడా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా అప్పులతో ఏం చేస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిందని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్.అప్పుల్లో తెలంగాణ.. లోటు బడ్జెట్‌తో ఆందోళనకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైందని కేటీఆర్ ఆరోపించారు. కాగ్ నివేదిక ప్రకారం, రాష్ట్ర ఆదాయం పడిపోవటంతో పాటు అప్పులు భారీగా పెరిగాయని ఆక్షేపించారు. మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ, ఇప్పుడు రూ.10,583 కోట్ల రెవెన్యూ లోటును ఎదుర్కోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు. పన్నేతర ఆదాయం కూడా దారుణంగా పడిపోయిందని, బడ్జెట్‌లో అంచనా వేసిన దానిలో కేవలం 3.37 శాతం మాత్రమే వసూలు అయిందని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్.నిధులు ఎటు పోతున్నాయి?అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి ప్రతీ రోజూ అప్పు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం ఈ సంవత్సరంలో ఇప్పటికే రూ. 20,266 కోట్లు అప్పుగా తీసుకుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. వార్షిక లక్ష్యంలో ఇది 37.5 శాతమని ఆక్షేపించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో-పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ఈ ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

## హనుమకొండలో టెన్నిస్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తా : మహ్మద్ అజీజ్‌ఖాన్



**హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 11:** హనుమకొండలో టెన్నిస్ క్రీడాభి వృద్ధికి కృషి చేస్తానని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్ అన్నారు. సోమవారం హనుమకొండ టెన్నిస్ అసోసి యేషన్ ఆధ్వర్యం లో జేఎన్ఎస్‌లో టెన్నిస్ గ్రౌం డ్‌లో పంద్రాగస్టు టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ జేఎన్ఎస్‌లోని టెన్నిస్ కోర్టులో ఫ్లడ్ లైట్లు, కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వరంగల్ జిల్లాను క్రీడా హబ్‌గా ఏర్పాటు చేయాలని సంకల్పించిందని, త్వరలోనే హనుమకొండలో స్పోర్ట్స్??స్కూల్, ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్ల సురేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ ఎర్రగట్టుస్వామి మాట్లాడుతూ జిల్లాలోని ఔత్సాహిక క్రీడాకారులను వెలుగులో తీసుకొచ్చేందుకు హనుమకొండలో ప్రతినెల ఒక టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి నాగయ్య(ఏసీపీ), శ్రీధర్(ఆర్ఐ) జోడి ప్రథమ స్థానంలో నిలవగా, శివరాజ్, రోహిత్ జంట ద్వితీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, ఏసీపీ అంబటి నర్సయ్య, పాటర్న్? కె.రవిచంద్ర, కోశాధికారి సిరికొండ సుదర్శన్, ఉపాధ్యక్షులు కుంజు బిహారి, వెంకట్ నారాయణ, మల్లారెడ్డి, పెరుమాండ్ల వెంకట్, వినీల్, సాత్విక్, శివరాజ్, వినయ్‌వర్ధన్‌రెడ్డి, కార్తీకుమారి, రడం శ్రీనివాస్ ఉన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు పార్లమెంట్‌లో చట్టం చేయాలి'



**రామగిరి, ఆగస్టు 11 :** తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంట్‌లో చట్టం చేయాలని సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం అన్నారు. సోమవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేపట్టి 56% ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. పార్లమెంట్‌లో ఆమోదింపజేసి చట్టం చేయడానికి బీజేపీ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు.మైనార్టీలకు రిజర్వేషన్లు వర్తింపజేస్తున్నారని కుంటి సాకులు చెప్పడం సరికాదన్నారు. ముస్లింలలో దూదేకుల, ఫకీరు, రాయికొట్టే కాశవారు అనేక సంవత్సరాల నుండి బీసీలుగా ఉన్నట్లుత తెలిపారు. బీజేపీ ద్వంద వైఖరి మానుకుని ఇప్పటికైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి.సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, దండెంపల్లి సరోజ, అవుట రవీందర్, నాగరాజు, విష్ణుమూర్తి, లక్ష్మణ్, లక్ష్మీపతి, దూదిమెట్ల వెంకన్న, నరసింహ పాల్గొన్నారు.


## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నివారణ : డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

- సింగరేణి ఉద్యోగి ఇంట్లో చోరీ చేసిన దొంగల పట్టివేత
- చోరీ సొత్తు రికవరీ



**రామవరం, ఆగస్టు 11 :** ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, దాని దృష్టిలో ఉంచుకుని కాలనీల్లో గ్రూపులుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ నాలా ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగిని వాకపల్లి వెంకటరమణ ఇంట్లో జరిగిన చోరీని పోలీసులు చేధించినట్లు తెలిపారు. సోమవారం టూ టౌన్ పరిధిలోని 4 ఇంక్లైన్ ప్రభుత్వ ఐటీఐ వద్ద టు టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం చెందిన నారసాని రమేశ్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి గొల్లగూడెం చెందిన ఓర్సు కుమార్, ఇరువురు మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా వస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకుని, సోదా చేయగా బంగారు వస్తువులు, నగదు కలిగి ఉండడంతో వారిని ప్రశ్నించడంతో ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ కు చెందిన రమణ ఇంటిలో దొంగతనం చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 22 తులాల బంగారం, 268 గ్రాముల వెండి, రూ.2,78,000 నగదును రికవరీ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు.

## వివాహమైన జస్ట్ 48 గంటలకే



**హైదరాబాద్, ఆగస్ట్ 11:** ప్రస్తుత జీవన శైలి కారణంగానో.. లేకుంటే తీసుకుంటున్న ఆహారం కారణంగానో.. నేడు గుండె జబ్బు సమస్యలు సర్వ సాధారణమై పోయాయి. ఈ జబ్బులు అసలు వయస్సుతో సంబంధం లేకుండా వచ్చేస్తున్నాయి. దీంతో అతి చిన్న వయస్సులోనే విద్యార్థులు గుండె పోటుతో మరణిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే.. క్రికెట్ ఆడుకుంటున్న బాలురు ఆకస్మాతుగా వచ్చిన గుండె పోటుతో ఆట స్థలంలోనే కుప్పకూలి పోతున్నారు. ఈ సంఘటనలు కోకొల్లలు. అలాగే వివాహ వేడుకల్లో డ్యాన్సులు చేస్తూ.. వరుడు నిట్టనిలువునా కూలిపోయి ఘటనలు చాలానే ఉన్నాయి. అందుకు సంబంధించిన వీడియోలు సైతం సోషల్ మీడియాను చుట్టేస్తున్నాయి.

దాదాపుగా ఇటువంటి సంఘటన ఇటీవల రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ లక్ష్మీ దుర్గా నగర్ కాలనీలో చోటు చేసుకుంది. ఈ కాలనీకి చెందిన సాయి అనిల్ కుమార్ వివాహం జులై 7వ తేదీన పెళ్లి కుమార్తె ఇంట జరిగింది. జులై 8వ తేదీ తెల్లవారుజామున వధువుతోపాటు తన ఇంటికి సాయి అనిల్ కుమార్ చేరుకున్నారు. ఆ వెంటనే అతడికి తీవ్ర గుండె పోటు వచ్చింది. ఇంట్లోనే అతడు కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి.. అతడిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మరణించారు.వివాహం జరిగి జస్ట్ 2 రోజులకే వరుడు మృతి చెందడంతో.. ఆ ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉద్యోగం చేస్తున్న అనిల్‌కు వివాహం చేస్తే.. ఒక ఇంటి వాడు అవుతాడని తామంతా భావించామంటూ అతడి తల్లిదండ్రులతోపాటు బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. కానీ ఇలా తిరిగి రానీ లోకాలకు పయనమవుతాడని తాము అస్సలు ఊహించ లేదని వారు చెబుతున్నారు. ఇంటి గుమ్మాలకు కట్టిన మామిడి ఆకులు వాడి పోకమునుపే.. తమ కుమారుడికి నిండు నూరేళ్లు నిండిపోయాయంటూ ఆ కన్న తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు స్థానికులతోపాటు బంధువులను తీవ్రంగా కలిచి వేస్తుంది.

## ప్రభుత్వ ప్రణాళికా లోపంతో రైతులకు సాగునీటి కష్టాలు : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

- ఏఎమ్మార్పీ నాలుగో మోటార్ మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలి
- గుడిపల్లి, గుర్రంపోడ్ మండలాల్లో ఎండుతున్న పంటలు
- కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి



**నీలగిరి, ఆగస్టు 11 :** ప్రభుత్వ ప్రణాళికా లోపంతో నల్లగొండ జిల్లా రైతులకు సాగునీటి కష్టాలు తప్పడం లేదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. జిల్లాలో సాగునీటి సమస్యలు తీర్చాలని కోరుతూ గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం నల్లగొండ కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా రైతులు సాగు నీటి సమస్యలతో నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిండినా, ఏఎమ్మార్పీ ప్రాజెక్ట్ ద్వారా ఆయకట్టుకు తగిన నీరు అందకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఏఎమ్మార్పీ నాలుగో మోటార్ (యూనిట్) క్యాపిటల్ ఓవర్‌హాలింగ్ మరమ్మతు పనులు రెండు నెలల క్రితం ప్రారంభమైనప్పటికీ, సకాలంలో పూర్తిచేయకపోవడం ఘోర వైఫల్యం అన్నారు. జూలైలోనే పూర్తి కావాల్సిన ఈ పనులు, ఆగస్టు నెల వచ్చినా ఇంకా కొనసాగుతూనే ఉన్నట్లు చెప్పారు. ఈ ఆలస్యం వల్ల ప్రస్తుతం మూడు మోటార్ల ద్వారా 1,800 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదల అవుతోందన్నారు. అందులో 525 క్యూసెక్కులు జంట నగరాలకు, 30 క్యూసెక్కులు మిషన్ భగీరథకు, 1,200 క్యూసెక్కులు ఉదయ సముద్రం నింపేందుకు వాడుతున్నారు. దీంతో ఆయకట్టుకు నీరు చేరడం లేదన్నారు.నీటి నిల్వలో ప్రభుత్వం విఫలంప్రధాన కాల్వ నీటి విడుదలను 1,200 క్యూసెక్కుల నుండి 950 క్యూసెక్కులకు తగ్గించడం జరిగిందన్నారు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజ్‌కి చేరి, గుడిపల్లి, గుర్రంపోడ్ మండలాల్లో వేల ఎకరాల పంటలు ఎండిపోతున్నట్లు చెప్పారు. ఇది మాత్రమే కాకుండా శ్రీశైలం ప్రాజెక్ట్ ద్వారా విడుదలైన నీటిని నిల్వ చేసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. సరైన ప్రణాళికతో నిల్వ చేసి ఉంటే నల్లగొండ జిల్లాకు ఈ స్థాయి కష్టాలు వచ్చేవి కావని తెలిపారు. ఉదయ సముద్రం ప్రాజెక్ట్‌కు 1,200 క్యూసెక్కుల నీటిని కేటాయిస్తూనే, అందులో కేవలం 1.2 క్యూసెక్కుల నీటిని తాగునీటి కోసం వినియోగించడం, మిగతా నీరును సరైన విధంగా పంపిణీ చేయకపోవడం బాధాకరం అన్నారు. కేవలం 0.5 క్యూసెక్కుల నీటితో బ్రాహ్మణ వెల్లంల, ఉదయ సముద్రం, అయిటిపాముల ప్రాజెక్ట్‌లను నింపడం అసాధ్యం అని సాంకేతికంగా తెలిసినా ప్రభుత్వం ఈ విషయాన్ని పూర్తిగా విస్మరించిందని తెలిపారు.చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలుగత సంవత్సరం ఇదే పరిస్థితి ఏర్పడినప్పటికీ పాఠాలు నేర్చుకోకుండా, ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలు లేకుండా వ్యవహరించడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, అగౌరవాన్ని స్పష్టంగా చూపిస్తోందన్నారు. సాగర్‌లో నీరు సమృద్ధిగా ఉండి కూడా, రైతులు ధర్నాలకు దిగే పరిస్థితి రావడం దురదృష్టకరం అన్నారు. కాబట్టి, దీనిపై ప్రభుత్వం తక్షణ జోక్యం చేసుకుని ఏఎమ్మార్పీ నాలుగో మోటార్ మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన వెంటనే పూర్తి చేయాలని, మోటార్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేసేలా చేసి, రోజుకు కనీసం 2,400 క్యూసెక్కుల నీటి విడుదలకు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని డిస్ట్రిబ్యూటరీలు, మైనర్లకు సమానంగా సాగునీరు చేరేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని, శ్రీశైలం, ఉదయ సముద్రం నీటి వినియోగంపై సమగ్ర సమీక్ష చేసి, జిల్లాకు గరిష్ట లాభం చేకూరేలా తక్షణ నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల రైతుల ఆగ్రహం రోజు రోజుకూ పెరుగుతోందని, తక్షణ చర్యలు తీసుకోకపోతే జిల్లా పెద్దఎత్తునఆందోళనలు చేపట్టే పరిస్థితి తప్పదని హెచ్చరించారు.

## హైడ్రాకు మార్షల్స్ షాక్ స్పందించిన రంగనాథ్




**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలతోపాటు ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై తాజాగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా మార్షల్స్ ఆందోళనపై ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికి అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు. హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్‌కి ఇంకా జీతం పెరుగుతుందని రంగనాథ్ వెల్లడించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కూడా.. జీతాలు పెంచే అంశంపై పరిశీలన చేస్తుందని తెలిపారు. హైడ్రా మార్షల్స్ పట్ల ఏ అధికారి అమర్యాదగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలా ఎవరైనా చేస్తే.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సమీక్షించి అక్కడ పరిస్థితిని చూసి జీతాలు పెంచే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఎక్కువ గంటలు పనిచేస్తే..హైడ్రాలో పని ఓవర్ టైమ్ ఇవ్వాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని రంగనాథ్ వెల్లడించారు.

## కల్వకుర్తి అన్ని మోటార్లను వెంటనే ఆన్ చేయాలి ఉత్తమ్‌ను డిమాండ్ చేసిన మర్రి జనార్ధన్ రెడ్డి



**హైదరాబాద్:** కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని అన్ని మోటార్లను వెంటనే ఆన్ చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. శ్రీశైలం జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ అధికారికంగానే 34,800 క్యూసెక్కుల నీటిని తరలిస్తుండగా, తెలంగాణ మాత్రం ఒక్క మోటార్ ద్వారా కేవలం 800 క్యూసెక్కుల నీటిని మాత్రమే తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని విమర్శించారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో 20 మండలాల్లో మొత్తం 447 చెరువులు ఉండగా,182 చెరువులు 50% కూడా నిండలేదని మర్రి జనార్దన్ రెడ్డి తెలిపారు. 175 చెరువులు 25% మాత్రమే నిండాయని, 90 చెరువులు పూర్తిగా వట్టిపోయాయని అన్నారు. మొత్తం చెరువుల సామర్థ్యం 6.28 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 2.55 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయని తెలిపారు. వనపర్తి జిల్లాలో 222 చెరువులు ఉండగా, 54% చెరువులు ఇంకా నిండలేదని.. మొత్తం చెరువుల సామర్థ్యం 8.39 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 4.23 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయని తెలిపారు. ఇంకా పూర్తి స్థాయిలో రిజర్వాయర్లు, చెరువులు నిండకముందే మోటార్లు ఎందుకు బంద్ చేశారని ఆయన ప్రశ్నించారు. వెంటనే మోటార్లు ఆన్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. మోటార్లు వెంటనే ప్రారంభించకపోతే రైతులతో కలిసి ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు.

## రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లకు భారీ డిమాండ్




**హైదరాబాద్:** రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నిర్వహించిన ఓపెన్ ప్లాట్ల వేలానికి అనూహ్య స్పందన వస్తోంది. హైదరాబాద్‌లో సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునేవారు ప్లాట్ల కోసం పోటీ పడుతున్నారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని తొర్రూర్ ప్రాంతంలో ఆదివారం వేలం నిర్వహించగా.. పలువురు ప్లాట్ల కోసం పోటీ పడ్డారు. ఒక్కో ప్లాట్ 300 నుంచి 450 చదరపు గజాల విస్తీర్ణం చొప్పున మొత్తం 100 ఓపెన్ ప్లాట్లు వేలానికి వచ్చాయి. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ చదరపు గజానికి రూ.25,000 కనీస ధరను నిర్ణయించింది. ఈ వేలంలో ప్లాట్లకు అంచనా వేసిన దానికంటే ఎక్కువ ధరలు వచ్చాయి. ముఖ్యంగా కార్నర్ ప్లాట్లకు అత్యధిక ధర పలికింది. తొర్రూరు ప్లాట్లలో అత్యధికంగా ఒక చదరపు గజం ధర రూ.65,700 పలికింది. మొత్తం 24 కార్నర్ ప్లాట్లలో ఒక్కో గజం రూ.67,500 వరకు పలికింది. 100 ప్లాట్ల సగటు ధర గజానికి రూ.33,000గా పలికినట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం ద్వారా రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు రూ.105 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఈ వేలం ప్రక్రియలో 240 మంది బిడ్డర్లు పాల్గొన్నారని తెలిపారు. హైదరాబాద్‌లో నివాస స్థలాలకు పెరుగుతున్న డిమాండ్‌ను ఈ వేలం ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు.కాగా, గతంలోనూ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఓపెన్ ప్లాట్లు వేలం వేయగా.. అనూహ్య ధర వచ్చింది. ఇటీవల మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని బహదూర్‌పల్లి ప్రాంతంలో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఓపెన్ ప్లాట్లకు వేలం నిర్వహించింది. ఈ వేలానికి మంచి స్పందన లభించింది. 68 ప్లాట్లలో, 50 ప్లాట్లను వేలంలో విక్రయించారు. కార్నర్ ప్లాట్లకు చదరపు గజానికి రూ.30 వేలు, ఇతర ప్లాట్లకు రూ.27 వేలు కనీస ధరగా నిర్ణయించారు. వేలంలో గరిష్ఠంగా చదరపు గజానికి రూ.46,500 ధర పలికింది. ఈ వేలం ద్వారా దాదాపు రూ.100 కోట్ల ఆదాయం వచ్చింది. నాగోల్ బండ్లగూడ, పోచారం ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లను విక్రయించారు. నాగోల్ సమీపంలోని బండ్లగూడలో 159 ఫ్లాట్లు, పోచారం సమీపంలోని 601 ఫ్లాట్లు వేలం ద్వారా విక్రయించారు. ఈ వేలం ద్వారా మొత్తం రూ.78 కోట్ల ఆదాయం వచ్చింది.

## హైడ్రా మార్షల్స్ విధులకు బహిష్కరణ ఎమర్జెన్సీ సేవలకు బ్రేక్



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఇప్పుడు హైడ్రా కీలక ప్రకటన వెలుగులోకి వచ్చింది . హైడ్రా మార్షల్స్, అంటే నగరంలో విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ కోసం పనిచేసే మాజీ సైనిక ఉద్యోగులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. వేతనాలు తగ్గించడంతో ఆగ్రహించిన వీరు తమ విధులను బహిష్కరించారు. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షాల వంటి ఎమర్జెన్సీ సేవలు పూర్తిగా స్తంభించాయి.ఏం జరిగింది?హైడ్రా మార్షల్స్‌లో చాలా మంది మాజీ సైనికులు ఉన్నారు. వీరు నగరంలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను కాపాడటంతో పాటు, వర్షా కాలంలో వరదల సమస్యలను తగ్గించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తారు. కానీ, ఇటీవల వీరి వేతనాలను తగ్గించడంతో ఇది సరికాదని విధులను బహిష్కరించారు. దీంతో 150 డివిజన్లలో హైడ్రా సేవలు బంద్ అయ్యాయి. ఈ నేపథ్యంలో మాన్సూన్ ఆపరేషన్స్ సహా అనేక సేవలపై వీరి ప్రభావం కనిపిస్తోంది.ఎమర్జెన్సీ సేవలకు బ్రేక్!ఈ నేపథ్యంలో హైడ్రా కంట్రోల్ రూమ్, ప్రజావాణి సేవలు కూడా నిలిచిపోయాయి. సాధారణంగా వర్షాకాలంలో నీరు నిలిచిన రోడ్లు, లోతట్టు ప్రాంతాల సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా టీమ్స్ రంగంలోకి దిగుతాయి. కానీ, ఇప్పుడు మార్షల్స్ సమ్మె వల్ల ఈ సేవలు ఆగిపోయాయి. నగరంలోని 11 అండర్‌పాస్‌ల నిర్వహణ, క్యాచ్‌పిట్‌ల శుభ్రత, నాలాల క్లీనింగ్ లాంటి కీలక పనులు కూడా నిలిచిపోయాయి. దీనివల్ల వర్షం వస్తే నీరు నిలిచి, ట్రాఫిక్ జామ్‌లు, లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు మరింత తప్పవు.ఇప్పుడేం జరగబోతోంది?ఈ సమ్మె వల్ల హైడ్రా, జీహెచ్ఎంసీల మధ్య సమన్వయం కూడా దెబ్బతింటోంది. నగరంలో వరద సమస్యలను తగ్గించేందుకు జీహెచ్ఎంసీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోంది. కానీ మార్షల్స్ లేకుండా ఈ ప్లాన్‌లు ఎంతవరకు సక్సెస్ అవుతాయో చూడాలి మరి. మార్షల్స్ డిమాండ్‌లను పరిష్కరించి, త్వరగా సేవలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే వర్షా కాలంలో హైదరాబాద్ వాసులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు.

# లిక్కర్ స్కామ్ కేసులో జగన్‌కు బిగ్ షాక్




**అమరావతి:** మద్యం కుంభకోణం కేసులో సిట్ దూకుడు ప్రదర్శిస్తుంది. మరి కొద్దిసేపట్లో.. విజయవాడ ఏసీబీ కోర్టులో రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేయనొంది సిట్. 200 పేజీలతో రెండో ఛార్జ్ షీట్‌ను రెడీ చేసినట్లు సిట్ అధికారులు తెలుపుతున్నారు. రెండవ ఛార్జ్ షీట్‌లో ముగ్గురి పాత్రపై కీలక ఆధారాలను పొందుపరిచినట్లు అధికారులు పేర్కొన్నారు. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పల కాల్ డేటా రికార్డు, గూగుల్ టేక్ అవుట్, ఇతర ల్యాప్‌టాప్‌లోని వివరాలను ఛార్జ్ షీట్‌లో జోడించినట్లు అధికారులు వెల్లడించారు. బిగ్‌బాస్ ఆదేశాల మేరకే మద్యం విధానం మార్పు, సిండికేట్ సమావేశాలు, ముడుపుల వ్యవహార విషయంలో కూడా ఈ ముగ్గురి పాత్ర కీలకమని ఉందని సిట్ అధికారులు నిర్ధారించారు. మద్యం ముడుపులను ఎలా సేకరించాలి, ఎక్కడ దాచాలి, బ్లాక్‌ను వైట్‌గా ఎలా మార్చాలి... అనే అంశాలపై బాలాజీ గోవిందప్ప సూచనలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. మద్యం విధానం రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని పేర్కొన్నారు. మద్యం ముడుపులు ఎవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు.. ఎవరెవరికి చేరింది అనే అంశంపై కూడా వివరాలను సేకరించినట్లు తెలిపారు. విజయ్ సాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్‌లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్లు అధికారులు చెబుతున్నారు. లిక్కర్ సిండికేట్ సమావేశాలకు పలుమార్లు ధనుంజయ్ రెడ్డి హాజరు అయినట్లు గూగుల్ టేక్ అవుట్సాక్ష్యాలను సిట్ పొందుపరిచినట్లు సమాచారం. ఈ ముడుపులలో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలు కూడా కొంతవరకు సొమ్ములు వెనకేసుకున్నారని సిట్ వివరించింది. ఈ మొత్తాన్ని బినామీల పేర్లతో పెట్టుబడులు పెట్టారని.. దానికి సంబంధించిన సాక్ష్యాలను సేకరించినట్లు సిట్ చెప్పుకొచ్చింది. గత నెల జులై 19వ తేదీన 305 పేజీలతో తొలి ఛార్జ్ షీట్దాఖలు చేసినట్లు సిట్ గుర్తు చేసింది. మూడు ట్రంక్ పెట్టెల్లో ఛార్జ్ షీట్‌తో పాటు వివిధ డాక్యుమెంట్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, హార్డ్ డిస్కులను కూడా కోర్టుకు సమర్పించిన సిట్. మొదటి ఛార్జ్ షీట్‌లో రాజ్ కేసిరెడ్డి ద్వారా ముడుపులు మిథున్ రెడ్డి, విజయ్ సాయిరెడ్డికి చేరాయని, అక్కడ నుంచి బాలాజీ ద్వారా అప్పటి సీఎం జగన్‌కు చేరాయని సిట్ స్పష్టం చేసింది.

# సిగ్గు చేటు జగన్: హోమ్ మంత్రి అనిత



**అమరావతి, ఆగస్ట్ 11:** జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో వైఎస్ జగన్ ఇలాకా పులివెందులలోని ప్రజలు తొలిసారిగా ప్రజాస్వామ్యం రుచి చూస్తున్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అమరావతిలో మంత్రి వంగలపూడి అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. పులివెందుల తమ అడ్డా అని జబ్బలు చరుచుకున్నవాళ్ళు ఇప్పుడు ప్రజాస్వామ్యానికి భయపడుతున్నా రంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అండ్ కో ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పులివెందులలో ఓటమి భయం పట్టుకున్నందుకే వైఎస్ జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్‌కు విలువలంటే తెలియదని.. అలాంటి ఆయన విలువల గురించి మాట్లాడడం సిగ్గుచేటు అని చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్టల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక జరుగుతుండటం చూసి ప్రజలు సైతం ఆశ్చర్యపోతున్నారన్నారు. బలవంతపు ఏకగ్రీవాలు చేసుకునే స్థాయి నుంచి 11 మంది అభ్యర్థులు స్థానిక జెడ్పీటీసీ ఎన్నిక బరిలో ఉండటం ప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు. పోలింగ్ బూత్ మార్చే అధికారం ముఖ్యమంత్రికి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరిగిన ప్రక్రియపై వైసీపీ నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధికి, ఎన్నికల సంఘం అధికారాలపై ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్‌కు కనీస అవగాహన లేక పోవడం దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. నెలలో 20 రోజులు బెంగుళూరులో ఉంటూ గంజాయ్, బ్లేడ్ బ్యాచ్‌లను కలిసేందుకు వచ్చే జగన్‌కు వాస్తవ పరిస్థితులు ఏం తెలుసు? అని ఆమె ప్రశ్నించారు. జగన్ హయాంలో జరిగినట్లు ఎక్కడైనా నామినేషన్లు ఎవరైనా లాక్కున్నారా?.. తిరుపతి ఉప ఎన్నికలో దొంగ ఓట్లు చేర్చినట్లు పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికలో ఎక్కడైనా చేర్చారా? అంటూ మంత్రి వంగలపూడి అనిత వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి ఆస్తి పంచకుండా కోర్టులో కేసు వేసిన వాడిని ఎలా నమ్మాలనే ఆలోచనలో పులివెందుల ప్రజలు ఉన్నారంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆమె చరకలంటించారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రాంతాల్లోని ప్రజలు.. ఈ ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు వేసేందుకు కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వైఎస్ సునీతకు కావాల్సిన సాయం అందిస్తు న్నామని స్పష్టం చేశారు. ఆమె తండ్రిని కిరాతకంగా సొంత మనుషులే చంపారన్న వైఎస్ సునీత బాధను అంతా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# త్వరలో జిల్లాల పేర్లు మార్పు అనగాని సత్యప్రసాద్ కీలక వ్యాఖ్యలు



**అమరావతి:** ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకునేందుకు.. సిద్ధం అయ్యింది. ఈ మేరకు రాష్ట్రంలో జిల్లాల పేర్లు మార్పు.. సరిహద్దుల మార్పులపై కసరత్తు చేస్తుంది. ఈనెల 13వ తేదీన జీవోఎం భేటి కానుంది. తాజాగా ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించడం, నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి వినతులకు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి సత్యప్రసాద్ తెలిపారు. అయితే.. ఈ పేర్ల మార్పుతో జిల్లాల సంఖ్య పెరుగుతుందనే చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునఃవ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ.. పాటించకుండా అడ్డదిడ్డంగా చేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. కానీ ఇప్పుడు నియమనిబంధనలతో మేధావుల సూచనల మేరకు జిల్లాల పేర్ల మార్పు.. సరిహద్దుల మార్పులకు పూనుకున్నట్లు తెలిపారు. జిల్లా పేర్లు మార్పు విషయంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయని మంత్రి చెప్పుకొచ్చారు. జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ.. వాటి సరిహద్దులు మార్చాలంటూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పరిష్కార మార్గాలను చూపేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు మరో ఆరుగురి మంత్రుల బృందంతో జీవోఎం కమీటీని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కమిటీ ఈనెల 13వ తేదీన మొదటిసారి సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. కావున.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు.. జిల్లా, మండల, గ్రామాల పేర్లు మార్పు, సరిహద్దుల మార్పుపైన వారి వినతులను సచివాలయానికి వచ్చి జీవోఎం కమిటీకి సమర్పించవచ్చు అని వివరించారు. ఈ జీవోఎం కమిటీలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నట్లు మంత్రి అనగాని వివరించారు. ప్రతి ఒక్కరూ జిల్లాల పేర్ల మార్పు విషయంలో తమ వినతులను.. అభ్యంతరాలను కమిటీకి అందిచాలని సూచించారు. వినతులను పరిశీలించిన అనంతరం వాటి ఆధారంగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులకు జీవోఎం కమిటీ చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

# ఆర్టీసీ ఉచిత ప్రయాణానికి మార్గదర్శకాలు విడుదల




అమరావతి, ఆగస్టు11: ఏపీవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. 'స్త్రీ శక్తి ' పథకం పేరిట మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల(ఆగస్టు) 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఐదు కేటగిరీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల్లో వెల్లడించింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ , ఎక్స్‌ప్రెస్, బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు పేర్కొంది. బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు బస్సుల్లో తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చని సూచించింది. తిరుమల – తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదని క్లారిటీ ఇచ్చింది. నాన్ స్టాప్ , ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతరాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. సప్తగిరి ఎక్స్ ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్ , ఏసీ బస్సులకు ఉచిత ప్రయాణం పథకం వర్తించదని తేల్చిచెప్పింది. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆదేశించింది. కండక్టర్లకు బాడీ ఒర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేసింది. బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం నిర్దేశించింది. తగు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది.

# సృష్టి ఫెర్టిలిటీ స్కాంలో కీలక మలుపు



**విశాఖపట్నం, ఆగస్టు11:** సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసులో కీలక సూత్రధారి డాక్టర్ నమ్రతకు ఉచ్చు బిగిస్తోంది. డాక్టర్ నమ్రత బ్యాంక్ అకౌంట్లు, బినామీ అకౌంట్లు, ఆస్తులపై దర్యాప్తు బృందం రంగంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పేరుతో అక్రమ సరోగసీ, ఐవీఎఫ్, శిశువుల అక్రమ రవాణా చేసి కోట్లాది రూపాయలను డాక్టర్ నమ్రత సంపాదించినట్లు సమాచారం. డాక్టర్ నమ్రత ఆస్తులు, ఆర్థిక మూలాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘా పెట్టింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, ఒరిస్సా, వెస్ట్ బెంగాల్‌లో డాక్టర్ నమ్రత అక్రమ సామ్రాజ్యం విస్తరించింది. శిశువులు చేతులు మారే విషయంలో ఒక్కొక్క శిశువుకు రూ.30 నుంచి రూ.40 లక్షల వరకు వసూలు చేసినట్లు హైదరాబాద్ పోలీసులు నిర్ధారించారు. డాక్టర్ నమ్రత సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో బాధితుల నుంచి సేకరించిన సొమ్ము విషయంలో పోలీసులు దృష్టి సారించారు. డిజిటల్ రూపంలో లావాదేవీలు, నగదు రూపంలోని లావాదేవీలు ఎంతమేరకు జరిగాయనే బ్యాంక్ అకౌంట్‌లను దర్యాప్తు బృందం అధికారులు పరిశీలించనున్నారు. డాక్టర్ నమ్రతకి సహకరించిన బ్యాంక్ అకౌంట్‌లపై దర్యాప్తు బృందం నిఘా ఉంచింది. డాక్టర్ నమ్రతతో పాటు సృష్టి బ్యాంక్ అకౌంట్‌లను దర్యాప్తు బృందం అధికారులు పరిశీలించారు. 2019 నుంచి 2025 వరకు భారీగా నగదు జమ అయినట్లు గుర్తించారు. సృష్టి పేరుతో సంపాదించిన అక్రమ సంపాదన ఫ్రీజ్ చేసే అవకాశం ఉంది. సరోగసీ పేరుతో డాక్టర్ నమ్రత చేతిలో మోసపోయిన బాధితుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటివరకు రాజస్థాన్‌కు చెందిన దంపతులు బయటకు రాగా, నల్లగొండకు చెందిన వారి నుంచి రూ.11 లక్షలు, ఓ ఎన్ఆర్ఐ నుంచి రూ.19 లక్షలు, హైదరాబాద్‌కు చెందిన జంట నుంచి రూ.16 లక్షలు, మరో జంట నుంచి రూ.12.5 లక్షలను డాక్టర్ నమ్రత వసూలు చేసినట్లు దర్యాప్తు బృందం అధికారులు నిర్ధారించారు.

# ఆడుదాం ఆంధ్రాలో రోజా స్కాం బయటపెట్టిన భూమా అఖిలప్రియ




ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రోజా స్కాం గురించి సంచలన ఆరోపణలు చేశారు. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ వైఎస్సార్సీపీ మాజీ మంత్రి ఆర్కే రోజాపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వ పథకాల పేరుతో రోజా కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని అఖిలప్రియ అన్నారు. ఆడుదాం ఆంధ్రాలో భాగంగా పలు టెండర్లలో తేడాలు ఉన్నట్లు గుర్తు చేశారు. ఆ క్రమంలో రోజా ప్రజల నిధులను వ్యాపారం కోసం వాడుకోవడమే కాకుండా, సొంత ప్రయోజనాల కోసం అధికారాన్ని ఉపయోగించుకున్నారని అఖిల ప్రియ ఆరోపించారు.

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం ఏడుగురు మృతి



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పూణె లోని చకన్ ప్రాంతంలో పికప్ వ్యాను అదుపు తప్పి లోయలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. పింప్రి చించ్వాడ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు మహిళలు, చిన్నారులు శ్రావణ మాసం సోమవారం సందర్భంగా కుందేశ్వర్ ఆలయానికి బయల్దేరారు. అయితే, డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన 30 అడుగుల లోతులోకి పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పింప్రి చించ్వాడ్ పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలించారు.

# పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి




**కడప, ఆగస్ట్ 11:** ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల్లో జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం పులివెందుల్లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లుతో పాటు ఇతర పోలింగ్ సామాగ్రి చేరుకున్నాయని వివరించారు. మంగళవారం పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 10,601 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 100 మంది ఎన్నికల అధికారులు, సిబ్బందిని వినియోగించనున్నారు. ఇక పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని గ్రామాలు సమస్యాత్మకం కావడంతో.. దాదాపు 700 మందితో భారీ భద్రతను పోలీస్ శాఖ కసరత్తు చేస్తోంది. మరోవైపు ఈ జడ్పీటీసీ ఎన్నికలను అటు అధికార కూటమితోపాటు ఇటు వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈ ఎన్నికలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠత నెలకొంది.

# పులివెందులలో ఎన్నికల వేళ వైసీపీకి హైకోర్టు షాక్



**కడప, ఆగస్ట్ 11:** మరికొన్ని గంటల్లో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ ఈ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పుపై జోక్యం చేసుకోవాలంటూ వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఏపీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ ఉప ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పులో జోక్యాన్ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఈ జడ్పీటీసీ ఎన్నికల్లో ఆరు పోలింగ్ బూత్‌లు మార్చాలంటూ లేళ్ల అప్పిరెడ్డి తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. అయితే మరికొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందని హైకోర్టుకు ఎన్నికల సంఘం తరఫున న్యాయవాదులు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్నికల ప్రక్రియ సైతం ప్రారంభమైందని కోర్టుకు వారు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పై విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల్లో జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం పులివెందుల్లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లుతోపాటు ఇతర పోలింగ్ సామాగ్రి చేరుకున్నాయని వివరించారు. మంగళవారం పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 10,601 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 100 మంది ఎన్నికల అధికారులు, సిబ్బందిని వినియోగించనున్నారు. ఇక పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని గ్రామాలు సమస్యాత్మకం కావడంతో.. దాదాపు 700 మందితో భారీ భద్రతను పోలీస్ శాఖ కసరత్తు చేస్తోంది. మరోవైపు ఈ జడ్పీటీసీ ఎన్నికలను అటు అధికార కూటమితోపాటు ఇటు వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈ ఎన్నికలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠత నెలకొంది.

## అమెరికాతో వాణిజ్య యుద్ధం ఇండియాకు మంచిది: రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి రాజశేఖర్



**అమెరికా:** అమెరికాతో వాణిజ్య యుద్ధం ద్వారా భారత్‌కు మంచి లాభమని విశ్రాంత ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి చింతపల్లి రాజశేఖర్ అభిప్రాయపడ్డారు. ఆదివారం డల్లాస్ పర్యటనలో భాగంగా ఇర్వింగ్‌లో ఆయన ప్రవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాంగ విధానాల వలన రెండు దేశాల మధ్య భద్రత, సమృద్ధి అనే అంశాలకు ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. ట్రంప్ ఆంక్షల కారణంగా చైనా భారత్‌కు స్నేహహస్తం చూపుతుందని తద్వారా మనకు అపార వాణిజ్య అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రెండు మూడు దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఇండియా శాసిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై ఆయన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో హరిహర పీఠం నిర్వాహకుడు సుబ్రహ్మణ్య శర్మ, కేసీ చేకూరి, చింతమనేని సుధీర్, కొల్లా అశోక్‌బాబు, వీరవల్లి శ్రీనివాస్, కాజా చందు, జిల్లెళ్లమూడి వెంకట్, పవన్, కిరణ్, మనోహర్, చుంచు రాఘవ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## డే కేర్ సెంటర్‌లో దారుణం చిన్నారిని చిత్ర హింసలు పెట్టిన మహిళా సిబ్బంది



**ఢిల్లీ :** ఓ డే కేర్ సెంటర్‌లో అత్యంత అమానవీయమైన సంఘటన ఒకటి చోటుచేసుకుంది. డే కేర్ సెంటర్‌లో పని చేసే మహిళా సిబ్బంది చిన్నారిపై ఘాతుకానికి ఒడిగట్టింది. చిన్నారిని చిత్రహింసలు పెట్టింది. కొట్టి, కొరికి గాయాలపాలు చేసింది. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్‌లో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. నోయిడా సెక్టార్ 137లోని పరస్ తీరియా రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో ఓ డే కేర్ సెంటర్ ఉంది. ఈ డే కేర్ సెంటర్‌ను రెసిడెన్స్ అసోసియేషన్ స్వయంగా నిర్వహిస్తోంది. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలోని రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లలో ఇలాంటి డే కేర్ సెంటర్లు చాలానే ఉన్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లల్ని డే కేర్ సెంటర్‌లలో వదిలి ఆఫీస్‌లకు వెళుతూ ఉంటారు. ఆఫీసు అయిపోయిన తర్వాత ఇళ్లకు తీసుకెళుతూ ఉంటారు. ఈ సంఘటన వెలుగులోకి రావటంతో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. రెండు రోజుల క్రితం చిన్నారి శరీరంపై తల్లిదండ్రులు గాయాలు గుర్తించారు. అలర్జీ కారణంగా అలా అయిందేమో అని వారు అనుకున్నారు. డే కేర్ సెంటర్‌లోని టీచర్లు ఆ గాయాలపై అనుమానం వ్యక్తం చేశారు. దీంతో తల్లిదండ్రులు చిన్నారిని ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ గాయాలను పరీక్షించిన వైద్యులు అవి పంటి గాట్లని తేల్చారు. తల్లిదండ్రులు షాక్ అయ్యారు. చిన్నారిని కొరికింది ఎవరో తెలుసుకోవడానికి డే కేర్ సెంటర్‌లోని సీసీటీవీ కెమెరాలను చెక్ చేశారు. దీంతో భయంకరమైన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సదరు మహిళా సిబ్బందిని అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై చిన్నారి తండ్రి సందీప్ మాట్లాడుతూ...' మేము మా చిన్నారిని కేవలం రెండు గంటలు మాత్రమే డే కేర్ సెంటర్లో ఉంచుతున్నాం. నెలకు 2,500 ఇస్తున్నాం. అక్కడ ముగ్గురు టీచర్లు ఉంటారని డే కేర్ సెంటర్ యజమాని చెప్పాడు. మా చిన్నారి మహిళా సిబ్బంది చేతిలో ఉంటుందని మాకు తెలియదు. యజమాని, మహిళా సిబ్బంది మీద కఠిన చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశాడు.

## నైట్ క్లబ్‌లో కాల్పుల కలకలం 8 మంది మృతి



**ఈక్వెడార్ :** ఈక్వెడార్ లో దారుణం చోటుచేసుకుంది. ఓ నైట్ క్లబ్‌లో కాల్పుల కలకలం చెలరేగింది. ఈ సంఘటనలో 8 మంది మృత్యువాతపడ్డారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. సాంటా లూసియా టౌన్‌లో గ్యాంగ్ వాయిలెన్స్ బాగా ఎక్కువైపోయింది. ఈ నేపథ్యంలోనే ప్రెసిడెంట్ డేనియల్ నోబోవా గత వారం ఎమర్జెన్సీ ప్రకటించారు. గ్యాంగ్ వాయిలెన్స్‌కు చెక్ పెట్టాలని భావించారు. అయితే, గ్యాంగ్ వాయిలెన్స్ తగ్గకపోగా.. మరింత పెరిగింది. ఆదివారం తెల్లవారు జామున నపోల్స్ నైట్ క్లబ్ బయట కొంతమంది కస్టమర్లు మందు తాగుతూ ఉన్నారు. ఈ నేపథ్యంలో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. అనంతరం అక్కడినుంచి పారిపోయారు. ఈ కాల్పుల్లో ఏడు మంది అక్కడికక్కడే చనిపోయారు. మరో నలుగు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ చనిపోయారు. మిగిలిన ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. చనిపోయిన వారిలో నైట్ క్లబ్ ఓనర్ జార్జ్ ఉర్క్విజో, మేయర్ సోదరుడు కూడా ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాల్పులకు గల కారణాలు ఏంటో పోలీసులకు ఇంకా తెలియరాలేదు. కాగా, 2025 సంవత్సరం మొదలైన నాటినుంచి ఇప్పటి వరకు ఏకంగా 4,619 హత్యలు జరిగాయి. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం 47 శాతం పెరిగాయి. 2023 నుంచి హత్యలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతీ ఏడాది హత్యలు పెరుగుతూ పోతున్నాయే తప్ప తగ్గటం లేదు.

## ఢిల్లీ వీధుల్లో ఒక్క కుక్క కూడా ఉండకూడదన్న సుప్రీంకోర్టు



**ఢిల్లీ, ఆగష్టు 11 :** ఢిల్లీ వీధుల్లో ఒక్క కుక్కకూడా ఉండటానికి వీల్లేదని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్సీఆం లోని అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని అధికారులకు ఆదేశాలిచ్చింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని స్పష్టం చేసింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న నివేదికల్ని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని చెప్పిన అత్యున్నత ధర్మాసనం.. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని చెప్పింది. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని తేల్చి చెప్పింది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులకు అదేశాలు జారీచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలుమెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తుషార్ మెహతా కోర్టుకు విన్నవించారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దివాలా.. ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా? అని సూటిగా ప్రశ్నించారు.

## ఢిల్లీ ఈసీ ఆఫీసుకి కదిలిన కూటమి ఎంపీలు.. అడ్డుకున్న పోలీసులు

**ఢిల్లీ:** ఓట్ల చోరీ ఆరోపణల నేపథ్యంలో దేశ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కుతోంది. ఈ క్రమంలో ఢిల్లీ పార్లమెంట్ ముఖ ద్వారం నుంచి కాంగ్రెస్, విపక్ష ఎంపీలు నిరసన ర్యాలీ చేపట్టారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయం వైపు నిరసన ర్యాలీ చేశారు. ర్యాలీ (ఆగస్టు 11, 2025) ఉదయం 11:30 గంటలకు పార్లమెంట్‌లోని ముఖ ద్వారం నుంచి ప్రారంభమైంది. ఆ క్రమంలోనే మార్చ్ గా వెళ్తున్న ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. ఎంపీల నిరసన ప్రదర్శనకు అనుమతి లేదంటూ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేయగా.. వాటిని ఎక్కి మరీ విపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. బారికేడ్లపైకి ఎక్కిన అఖిలేష్ యాదవ్ నిరసన ప్రదర్శన సందర్భంగా సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ పోలీసుల బారికేడ్ల పైనుంచి ఎక్కి దూకారు. ఈ మేరకు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ వరకు నిరసన ప్రదర్శన చేస్తున్న ఇండియా కూటమి నేతలను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితా




స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు వ్యతిరేకంగా, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటింగ్ మోసం జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలుపుతున్నారు. ఎంపీలు టెర్రరిస్టులా? ఈ ర్యాలీ నేపథ్యంలో శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎంపీలు ఇప్పుడు టెర్రరిస్టులా అని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ పోలీసులు తమను అడ్డుకుంటే, అది దేశంలో ప్రజాస్వామ్య సంస్థలకు ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు నిరసన చేయడానికి కూడా ఇన్ని ఆంక్షలు ఎందుకని ప్రశ్నించారు. తర్వాత ఏం జరగబోతోంది? బిహార్ ఓట్ల జాబితాలో అవకతవకలు జరిగాయని, 2024లో ఓట్ల చోరీ జరిగిందని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థన మేరకు %జుజ×% ఈ రోజు మధ్యాహ్నం చర్చలకు సమయం కేటాయించింది. ఈ ర్యాలీ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే.. ఎంపీలతో ఒక ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎన్ని కల అవకతవకలపై ఒక సాధారణ వ్యూహాన్ని రూపొందించే ప్ర యత్నం జరుగనుంది. అంటే, ఈ ర్యాలీ కేవలం నిరసనతో ఆగి పోదు. మరింత ప్రణాళికతో కొనసాగే అవకాశం ఉంది.

# మంత్రి పదవికి కేఎన్ రాజన్న గుడ్ బై సొంత పార్టీపైనే విమర్శల ఫలితం

**కర్నాటక:** కర్నాటక సహకార మంత్రి, ముఖ్యమంత్రి మద్దతు దారుడైన కేఎన్ రాజన్న తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సమర్పించారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మద్దదారుల నుంచి తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో ఆయన పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఓట్ల చోరీ అంశంపై సొంత పార్టీపై ఆయన విమర్శలు గుప్పించడంతో పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. గతవారంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ బెంగళూరులో ర్యాలీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాతంతో వ్యవహరిస్తోందని.. బెంగళూరు సెంట్రల్ వంటి కీలక నియోజకవర్గాల్లో పార్టీ ఓటమికి ఓట్ల చోరీయే కారణమని ఆరోపించారు. అయితే, ఈ వ్యాఖ్యలపై రాజన్న కీలక వ్యాఖ్యలు చేశారు. మన సొంత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓటర్ల జాబితాలను సవరించారని గుర్తుంచుకోవాలని.. ఆ సమయంలో



పార్టీ ఎందుకు కళ్లు మూసుకుందని ఆయన ప్రశ్నించారు. అక్రమాలు జరుగుతున్నాయన్నది నిజమే, కానీ, అవి మన ముక్కు కిందనే జరిగిందనేది మనకు అవమానకరం అన్నారు. ఓటర్ల జాబితా వంటి అంశాలపై సకాలంలో చర్యలు తీసుకోవడం మన బాధ్యత అవుతుందని రాజన్న వ్యాఖ్యానించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రచురించిన తర్వాత ఈసీఐ అభ్యంతరాలను ఆహ్వానించిందన్న విషయాన్ని ఆయన ఎత్తి చూపారు. పలువురు రాజన్న వ్యాఖ్యలను స్వాగతించగా.. మరికొందరు సీనియర్లు పార్టీ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపి ంచారు. రాజన్న వ్యాఖ్యలపై డీకే వర్గీయులు మండిపడ్డారు. ఆయన పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే కర్నాటక కాంగ్రెస్‌లో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మద్దతుదారుల మధ్య సీఎం పదవి విషయంలో అంతర్గత విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే.

## రాహుల్ వ్యాఖ్యలతో విభేదించిన కర్ణాటక మంత్రి కెఎన్ రాజన్న రాజీనామా

**బెంగళూరు, ఆగష్టు 11 :** కర్ణాటక సహకార శాఖ మంత్రి కెఎన్ రాజన్న తన పదవికి రాజీనామా సమర్పించారు. ఆయన ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు తన రాజీనామాను సమర్పించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై చేసిన 'ఓటు చోరీ' ఆరోపణలను రాజన్న బహిరంగంగా విమర్శించిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలో ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. అయితే, రాజన్న, ఈ అక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని, అప్పట్లో పార్టీ నాయకులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని ప్రశ్నించారు. స్వంత పార్టీలో, కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి కూడా రాజన్న చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ అధిష్టానాన్ని కలవరపరిచాయి. పార్టీ అధికారిక వైఖరికి విరుద్ధంగా రాజన్న మాట్లాడటంతో పార్టీ హైకమాండ్ తోపాటు, కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కూడా ఖంగుతున్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డి.కె. శివకుమార్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు రాజన్న



వ్యాఖ్యలను తప్పుపట్టారు. దీంతో, కాంగ్రెస్ అధిష్టానం రాజన్నను రాజీనామా చేయాలని ఆదేశించింది. సీఎం సిద్ధరామయ్యతో చర్చల అనంతరం రాజన్న తన రాజీనామాను సమర్పించారు. సీఎం సిద్ధరామయ్యకు సన్నిహితుడైనప్పటికీ పార్టీ ఒత్తిడి మేరకు రాజన్న రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇది బీజేపీ తనకు అనుకూలంగా మల్చుకుని రాహుల్ గాంధీ పై తీవ్ర స్థాయిలో దుమ్మెత్తిపోస్తోంది. ఎన్నికల సంఘం పట్ల రాహుల్ గాంధీ అనుసరిస్తున్న విధానం పూర్తిగా తప్పుడు విధానమని విమర్శిస్తోంది. రాహుల్ వైఖరిని స్వంత కాంగ్రెస్ సీనియర్ నేతలే తప్పుపడుతున్నారని ఎద్దేవా చేస్తోంది. ఇక, రాజీనామా చేసిన రాజన్నను దమ్మున్నోడు అంటూ కీర్తిస్తోంది. కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం లేదని.. నిజం చెబితే రాజీనామా చేయమని అడుగుతారని కర్ణాటక బిజెపి సీనియర్ నేత సిటి రవి విమర్శించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి ఇంకా దాదాపు మూడేళ్లకు పైగా అధికారం ఉంది. మంత్రిగా ఉండి కూడా.. దీనిని కూడా కాలదన్ని రాజన్న నిజాయితీగా వాస్తవాల్ని చెప్పే ప్రయత్నం చేశారని.. కన్నడిగులు శహభాష్ రాజన్న అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. అధికారమే పరమావధిగా నేతలు పార్టీలు ఫిరాయిస్తున్న ఈ రోజుల్లో రాజన్న తీరుని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

## గతేడాది 2.17 లక్షల ఫేక్ కరెన్సీ నోట్ల పట్టివేత లోక్‌సభలో కేంద్ర మంత్రి వెల్లడి

**ఢిల్లీ:** గత ఆర్థిక సంవత్సరంలో (2024- 25) మొత్తం 2.17 లక్షల ఫేక్ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నామని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తాజాగా వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే (2.23 లక్షలు ఫేక్ నోట్లు) ఈ సారి వీటి సంఖ్య కొద్దిగా తగ్గిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. మంత్రి ప్రకటన ప్రకారం, 1,17,722 నకిలీ రూ.500 నోట్లు, 51,069 నకిలీ100 నోట్లు, 32,660 ఫేక్ 200 నోట్లను కేంద్రం స్వాధీనం చేసుకుంది. ఇతర డినామినేషన్‌ల ఫేక్ కరెన్సీ నోట్లు కూడా లభించాయి. ఈ మేరకు మంత్రి లోక్ సభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ప్రభుత్వం, ఆర్‌బీఐతో కలిసి, నోట్ల భద్రతా ఫీచర్లను



తరచుగా సమీక్షిస్తుంటుందని కేంద్ర మంత్రి పంకజ్ పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో నోట్లకు కొత్త భద్రతా ఫీచర్లు జోడిస్తామని తెలిపారు. ఆర్‌బీఐ యాక్ట్ సెక్షన్ 25 ప్రకారం ఈ చర్యలు తీసుకుంటామని వివరించారు. నకిలీ నోట్లకు అడ్డుకట్ట వేసేందుకు ఇది నిరంతరంగా జరిగే ప్రక్రియ అని కూడా వెల్లడించారు. ఇక లోక్ సభ సభ్యులు అడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ దేశంలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల స్థిర ఆస్తులు గత మూడు సంవత్సరాలుగా పెరుగుతున్నాయని అన్నారు. 2021%-%22 సంవత్సరంలో 7.6%, 2022%-%23లో 10.3%, 2023%-%24లో 10.2% మేర ఫిక్సడ్ అసెట్స్ పెరిగాయని తెలిపారు. ఇక బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు 2021%-%22 ఆర్థిక సంవత్సరంలో 401 ప్రాజెక్టులను ఆమోదించగా, 2023%-%24 నాటికి ఈ సంఖ్య 944 కి పెరిగిందని మంత్రి అన్నారు. మొత్తం ప్రాజెక్టుల వ్యయం ?1.4 లక్షల కోట్ల నుండి ?3.9 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు.

# మెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎందుకు భారత్ పై ద్వేషం, చైనాపై ప్రేమ ఒలకబోస్తున్నారు

**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న భారత్ వ్యతిరేక చేష్టలు తారాస్థాయికి చేరుతున్నాయి. తనకు తాను 'శాంతి దూత'గా పదే పదే చెప్పుకుంటున్న ట్రంప్.. ఇప్పుడు భారత్ పై విషం కక్కుతూ, మన దాయాది దేశాలైన చైనా, పాకిస్థాన్ లపై విపరీతమైన ప్రేమ ఒలకబోస్తూ ఆయా దేశాల్ని దువ్వుతున్నారు. ఇటీవల ప్రపంచ దేశాలపై పెద్ద ఎత్తున ట్రేడ్ టారిఫ్స్ విధించిన అమెరికా అధ్యక్షుడు.. చైనా దగ్గర తన పప్పులు ఉడక్కపోవడంతో చచ్చినట్టు ఆదేశంతో కాళ్ల బేరానికి దిగారు. ఇప్పుడు మరింత దిగజారి చైనాపై టారిఫ్స్ తగ్గిస్తూ, భారత్ మీద భారీగా సుంకాలు, జరిమానాలు పెంచుతూ కొత్త డ్రామాకు తెరతీస్తున్నారు. భారత్ - పాకిస్థాన్ యుద్ధాన్ని తానే ఆపానంటూ అనేక సార్లు ప్రకటించుకున్నారు డోనాల్డ్ ట్రంప్. అయితే, భారత్ దీనిని ఖండించడంతో.. మాట మార్చి తన పాత్రేమీ లేదంటూ ఒకటి రెండు సార్లు వివరణ ఇచ్చారు. అయితే, మళ్లీ పాత పాటే పాడుతూ తన వల్లే యుద్ధం ఆగిందంటూ చాలా మార్లు ప్రకటించారు. అయితే, ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేసిన ఘనతను ఎప్పుడూ డోనాల్డ్ ట్రంప్ కు ఇవ్వలేదు భారత్. ఇది ట్రంప్ ఆగ్రహానికి ఒక కారణంగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక, తక్షణ కారణంగా రష్యాతో భారత్ నెరుపుతున్న వాణిజ్య సంబంధాల్ని అమెరికా



అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను ఆపాలని ట్రంప్ ఆదేశిస్తున్నారు. భారత్ ఇస్తున్న డబ్బుతోనే రష్యా.. ఉక్రెయిన్ తో యుద్ధం చేయగలుగుతోందంటూ ట్రంప్ ఆరోపిస్తున్నారు. దీని వల్లే భారత్ మీద 50 శాతం సుంకాలు, జరిమానాలు విధిస్తున్నట్టు చెప్పుకొస్తున్నారు. భారత్ ను ఆడిపోసుకుంటూ.. ఇదే సమయంలో చైనాపైన సుంకాలు తగ్గిస్తున్నట్టు రోజుకో రకమైన ప్రకటనలు చేస్తూ ఇప్పుడు చైనా ప్రేమకోసం ఉవ్విళ్లూరుతున్నారు ట్రంప్. మరోవైపు, 'అమెరికా ఫస్ట్' విధానాన్ని హైలైట్ చేస్తూ.. భారతదేశం.. అమెరికా మీద ఎక్కువ సుంకాలు (52% వరకు) విధిస్తోందని, ఇది అమెరికాకు నష్టం కలిగిస్తోందని ట్రంప్ వాదిస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా - డాలర్ ఆధిపత్యం. భారత్, రష్యా, చైనాలు దేశాలలో భాగంగా స్థానిక కరెన్సీలలో వాణిజ్యాన్ని పెంచడం.. డాలర్ ఆధిపత్యానికి ముప్పుగా ట్రంప్ భావిస్తున్నారు. ఈ విధానం అమెరికన్ డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తుందని ట్రంప్ ఆందోళన చెందుతు న్నారు. దీంతోపాటు, భారత్ - చైనా మధ్య మెరుగవుతున్న దౌత్య సంబంధాలు కూడా ట్రంప్ కు కంటగింపుగా మారాయి. మరోవైపు, మోదీ చైనా పర్యటన అమెరికాకు సవాలుగా మారింది. ఎందుకంటే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆధిపత్యాన్ని అడ్డుకోవడానికి భారత్‌ను వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా భావిస్తుంది. అందుకే ఇప్పుడు ప్లేటు మార్చి.. చైనా గురించి 'నేను చైనా ప్రజలను ప్రేమిస్తాను' వంటి కొత్త మాటలు మాట్లాడుతున్నారు ట్రంప్. పని లో పనిగా పాకిస్థాన్ తో విపరీతమైన స్నేహం నెరుపుతూ భారత్ ను ఇరుకున పెట్టే తంత్రాలకు సైతం దిగుతున్నారు ట్రంప్.

# ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృధా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృధా అవుతోంది. వీటికి చిత్తశుద్ది ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా



కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్తతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నరాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

**● ఆయన ఆరోగ్యంపై మాకు ఆందోళనగా ఉంది ● ఆయనతో మాట్లాడాలని అనుకున్నా సాధ్యం కాలేదు ● హోంమంత్రి అమిత్ షాకు శివసేన ఎంపి సంజయ్ రౌత్ లేఖ**

**న్యూఢిల్లీ,ఆగస్ట్11:** రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడం ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజ్రయౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆయనతో సంప్రిందించాలని చూసినా ఆయన ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశ మైంది. అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- ఆయన చెప్పినప్పటికీ.. దీనిపై విపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ తాజాగా శివసేన (యూబీటీ-) సీనియర్ నేత సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో



కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. మన మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడున్నారన్న దానిపై ఎలాంటి సమాచారం లేదు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలపై స్పష్టత రావట్లేదు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. సుప్రీంకోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. గతవారం పలువురు విపక్ష నేతలు కూడా ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు.

# చర్చి కేంద్రంగా రాజకీయ చదరంగం



బలవంతంగా మతమార్పిడి, మానవ అక్రమ రవాణా నేరారోపణలపై కేరళకు చెందిన ఇద్దరు నన్స్ (క్రైస్తవ సన్యాసినులు)ను చత్తీస్‌గఢ్ పోలీసులు జులై 25న అరెస్టు చేశారు. దీంతో విపక్షాలు తీవ్ర నిరసన పాటించడం ప్రారంభించాయి. తూర్పు, పడమరలుగా ఉండే ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ పార్టీలు అత్యవసర ఐక్యతను ప్రదర్శించాయి. ప్రత్యేక ప్రతినిధి వర్గాలను చత్తీస్‌గఢ్‌కు పంపాయి. చత్తీస్‌గఢ్‌లో బిజెపి ప్రభుత్వమే ఉన్నప్పటికీ, వారి భజరంగదళ్ మూకల నిర్వాకం వల్లనే ఈ అరెస్టులు జరిగినప్పటికీ కేరళ బిజెపి మాత్రం ఈ సంఘటనపై రాజకీయంగా ఒక ప్రతినిధి బృందాన్ని చత్తీస్‌గఢ్‌కు పంపింది. మొత్తం మీద వీరందరి ప్రయత్నాల ఫలితంగా చివరకు ఎన్ఐఎ కోర్టు ఇద్దరు నన్‌లకు బెయిల్ మంజూరు చేసింది.కేరళకు చెందిన క్రైస్తవ మిషనరీలకు ఉత్తరాదిలో చట్టపరమైన ఇబ్బందులు, అకారణ శత్రుత్వం ఎదురు కావడం ఇది మొట్టమొదటిసారి కాదు. అయితే ఈ కేసులో ప్రత్యేకంగా తీవ్ర రాజకీయ ప్రతిధ్వని, బలమైన స్పందన లభించడానికి కారణం ఆ నన్స్ కేథలిక్కులు. కొన్ని నెలల్లో కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేథలిక్ నన్స్‌ను నిర్బంధంలో ఉంచడం ఆగ్రహావేశాలకు దారితీసింది. కేరళలో హిందువులు, ముస్లింలు, తరువాత మూడో భారీ సామాజిక వర్గం క్రైస్తవులే. ముఖ్యంగా కేథలిక్ క్రైస్తవుల ప్రభావం చెప్పుకోతగినంతగా ఉంటోంది. విద్యారంగం, ఆరోగ్య భద్రత, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లోనే కాదు, రాజకీయాల్లో, పాలనా విధానాల్లో కూడా వారి ప్రాముఖ్యత కనిపిస్తోంది.గత కొన్ని సంవత్సరాలుగా ఈ సామాజిక వర్గం రాజకీయ కార్యకలాపాలతో నిమగ్నమైంది. భారీ ఎత్తున యువత పశ్చిమ దేశాలకు వలసపోతుండడం, తదితర సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తోంది. రాజకీయాలపై చర్చికి పట్టు ఎంత ఉందో అస్పష్టమే అయినప్పటికీ చత్తీస్‌గఢ్ సమస్య చర్చిని తిరిగి రాజకీయ ప్రభావం వైపు మళ్లిస్తోంది.

# ఇసి స్వతంత్రతపై నీలినీడలు

గత లోకసభ ఎన్నికల్లో జరిగిన అవకతవకలపై రాహుల్ గాంధీ ఢిల్లీలో ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. ఎన్నికల కమిషన్, బిజెపి కుమ్మక్కై ఎన్నికల అక్రమాలకు పాల్పడి ప్రజా తీర్పును అపహాస్యం చేశాయని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీ జరిగినట్లు రాహుల్ గాంధీ పిపిటి ద్వారా బహిర్గతపరిచిన అంశాలు ప్రజాస్వామ్య వాదులను, మేధావులను, విశ్లేషకులను దిగ్భ్రాంతికి గురిచేశాయి. కర్ణాటకలోని బెంగళూర్ సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో రాహుల్ గాంధీ బయటపెట్టిన ఎన్నికల అక్రమాలు భారత ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి జీవనాడి వంటి ఓటు హక్కును అపహాస్యం పాలు చేసేలా బయటపడిన సంఘటనల పట్ల ప్రజలు విస్తూపోతున్నారు.ఓట్ల దొంగతనానికి పాల్పడి దేశంలోని అనేక లోకసభ స్థానాలను ఎన్నికల కమిషన్ మద్దతుతో బిజెపి గెలుచుకుని నిజమైన ప్రజాతీర్పును మంటగలిపిందని . రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. మహా దేవపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో నకిలీ ఓటర్లు, గుర్తింపు లేని చిరునామాలు, పెద్ద మొత్తంలో ఓటర్లు ఒకే అడ్రస్‌లో ఉండటం, ఫోటో గుర్తించేలా లేని ఓటర్లు, ఫామ్ 16 దుర్వినియోగపరచటం లాంటి ఐదు అంశాలతో ఎన్నికల కమిషన్, బిజెపిలు ఎన్నికల ఫలితాలు తారుమారు చేసిన వైనాన్ని రాహుల్ ఎండగట్టాడు. రాహుల్ గాంధీ టీం మ్యాన్యువల్‌గా ఇసి ఇచ్చిన వేల కొలది ఓటర్ జాబితాలను గత కొన్నాళ్లుగా విశ్లేషించినట్లు అతని మాటలతో తెలుస్తోంది. మహాదేవపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో నకిలీ ఓటర్లు 11,965 మంది, గుర్తింపు లేని చిరునామాలలో 40,009 మంది ఓటర్లు, ఒకే అడ్రస్‌లో ఉన్న ఓటర్లు 10,452 మంది, ఫోటో గుర్తింపు లేని ఓటర్లు 4,132 మంది, ఫామ్ 6ను దుర్వినియోగపరచిన వారు 33,692 మంది ఉన్నారన్నారు.మొత్తం 1,00,250 నకిలీ ఓట్లు ఉన్నట్లు తేల్చిచెప్పడంతో ఎన్నికల కమిషన్ పనితీరుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. బెంగళూర్ సెంట్రల్ లోకసభ నియోజకవర్గ పరిధిలోగల ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీకి 82,000 మెజారిటీ వచ్చింది. మిగిలిన మహాదేవపుర సెగ్మెంటులో బిజెపికి ఒక లక్ష 1,14,046 ఓట్ల మెజారిటీ రావడంతో 32,707 ఓట్ల మెజారిటీతో బిజెపి గెలిచింది. ఈ సెగ్మెంట్‌లో ఓ సింగిల్ బెడ్ రూమ్ ఇంటి చిరునామాపై 80 మంది, ఒకే గది ఉన్న మరో ఇంటిలో 46 మంది ఓటర్లు ఉన్నట్లు తేలడంతో ఎన్నికల అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో కళ్లకు కడుతున్నాయి.కంప్యూటర్లలో సులభంగా విశ్లేషించేందుకు అనువుగా ఉండే డిజిటల్ ఓటర్ల జాబితాలను ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరితే తిరస్కరించడాన్ని పలువురు ఆక్షేపిస్తున్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్న ప్రస్తుత తరుణంలో డిజిటల్ ఓటర్ల జాబితాలు పబ్లిక్ డొమైన్‌లో ఉంటే ఓటర్ల జాబితాలలో ఉండే లొసుగులు బయట పడతాయనే ఉద్దేశంతోనే ఎన్నికల కమిషన్ నిరాకరిస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దేశంలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ పరిధిలోనే ఇన్ని అక్రమాలు జరిగితే దేశవ్యాప్తంగా మరెన్నో అవకతవకలతో ప్రజాతీర్పుకు పాడె కడుతున్నారన్న అనుమానాలు ప్రజలలో వస్తున్నాయి. ఎన్నికల కమిషనర్ల నియామకపు బిల్లు 2023 డిసెంబర్ లో పార్లమెంట్ ఆమోదం పొందిన తరువాత భారత ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. భారత




రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తాడు. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం పార్లమెంట్ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని రాజ్యాంగ నిబంధన ఆదేశించిన చట్టం రూపుదిద్దుకోలేదు. 1991లో పార్లమెంటు ఎన్నికల కమిషన్ చట్టాన్ని ఆమోదించింది. ఇందులో కేవలం ఎన్నికల కమిషనర్ల వేతనం, సేవా నిబంధనలు మాత్రమే ఆమోదం పొందాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియకు అవకాశం కల్పించలేదు. ప్రధానమంత్రి సిఫార్సుల మేరకే రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్ల నియామకాలు చేస్తున్నాడు. సుప్రీం కోర్టు అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2023 కేసులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల కమిషనర్లను నియమించడానికి పార్లమెంటు చట్టాన్ని రూపొందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంది. ప్రధానమంత్రి, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తి తో కూడిన కమిటీ సలహా మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమించాలని జస్టిస్ కెఎం జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆదేశించింది.సుప్రీంకోర్టు ఆదేశాలు రుచించని ప్రభుత్వం ఆగమేఘాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవా నిబంధనలకు సంబంధించిన బిల్లు తయారు చేసింది. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి గతంలో గోస్వామి కమిటీ, లా కమిషన్ సూచనలు, సుప్రీం కోర్టు 2023లో చేసిన ఆదేశాలను ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఎన్నికల కమిషనర్ల నియామక బిల్లు 2023 డిసెంబర్ 12న రాజ్యసభ, డిసెంబర్ 21వ తేదీన లోకసభ ఆమోదంతో చట్టంగా అమల్లోకి వచ్చింది. చట్టం ప్రకారం సెలక్షన్ కమిటీ సిఫార్సు మేరకు ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తాడు. సెలక్షన్ కమిటీలో ప్రధానమంత్రి, కేబినెట్ మంత్రి, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు ఉంటారు. దీని ప్రకారం ప్రభుత్వం (ప్రధానమంత్రి, కేబినెట్ మంత్రి) సూచించిన వ్యక్తులే ఎన్నికల కమిషనర్లుగా నియామకం అవుతారు.సెలక్షన్ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేబినెట్ మంత్రికి స్థానం కల్పించడంలోని నైతికతనే రాహుల్ గాంధీ గతంలో ప్రశ్నించడం జరిగింది. ముగ్గురు సభ్యులలో మెజారిటీ సూత్రం ప్రకారం ప్రతిపక్ష నాయకుడి సూచనకు అర్థమే లేకుండాపోతోంది.

# ఐపీఎల్ పై అభిమాని ప్రశ్న ధోనీ ఫన్నీ రిప్లై



టీమిండియా మాజీ లెజెండ్ ఎంఎస్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలిగి ఐదేళ్లు పూర్తయింది. అయితే ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌టు తరఫున మాత్రం ధోనీ ఆడుతున్నాడు. ధోనీని తమిళ అభిమానులు ఎంతగానో అభిమానిస్తారు. ధోనీని పసుపు రంగు జెర్సీలో చూసి మురిసిపోతారు. ధోనీ ఎప్పటికీ ఐపీఎల్ ఆడుతూనే ఉండాలని కోరుకుంటారు. అయితే మోకాలి నొప్పితో బాధపడుతున్న ధోనీ వచ్చే సీజన్ ఆడతాడో, లేదో ఇంకా క్లారిటీ లేదు. తాజాగా ధోనీ ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఆ కార్యక్రమంలో ధోనీకి వచ్చే ఐపీఎల్‌లో ఆడతారా? అనే ప్రశ్న ఎదురైంది. వ్యాఖ్యాతల నుంచి వచ్చిన ఆ ప్రశ్నకు ధోనీ స్పందిస్తూ.. 'వచ్చే సీజన్ ఆడతానో లేదో తెలియదు. అయినా అందుకు ఇంకా చాలా సమయం ఉంది. డిసెంబర్‌లో నిర్ణయం తీసుకుంటా. ఇప్పుడే చెప్పడం సరైంది కాదు' అని ధోనీ చెప్పాడు. ఆ సమయంలో ఓ అభిమాని.. 'మీరు తప్పకుండా ఆడాలి సర్' అని అరిచాడు. దానికి ధోనీ స్పందిస్తూ.. 'నా మోకాలు నొప్పిగా ఉంది. దానిని ఎవరు భరిస్తారు' అని ప్రశ్నించాడు.

# ఢిల్లీలో టెస్లా సెకెండ్ షోరూం ప్రారంభం




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూంను కూడా తెరిచింది. దేశ రాజధాని ఢిల్లీలో తన సెకెండ్ షోరూంను సోమవారం అధికారికంగా ఓపెన్ చేసింది. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీ లో ఓపెన్ చేసింది.' మోడల్ కార్ల అమ్మకాలు..ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా. (రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది.ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

# రోకో భవిష్యత్‌పై నీలినీడలు ఆ కండీషన్‌కు ఒప్పుకోకుంటే వన్డేలకూ వీడ్కోలు తప్పదా




ముంబై : ఆధునిక భారత క్రికెట్ దిగ్గజాలుగా వెలుగొందుతున్న భారత వన్డే జట్టు సారథి రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్ కెరీర్ ముగిసినట్లేనా? ఇప్పటికే టీ20లు, టెస్టుల నుంచి తప్పుకున్న ఈ ద్వయం.. ప్రస్తుతానికి వన్డేలలో కొనసాగుతున్నది. రెండు ఫార్మాట్ల నుంచి వైదొలిగినా భారత వన్డే జట్టుకు రోహిత్ ఇప్పటికీ సారథిగా ఉన్నాడు. అయితే నవంబర్‌లో ఆస్ట్రేలియాతో జరుగబోయే వన్డే సిరీస్ తర్వాత ఈ ఇద్దరూ ఆటకు పూర్తిగా వీడ్కోలు పలుకనున్నారని గుసగుసలు వినిపిసు_న్నాయి. వన్డే ప్రపంచకప్ (2027) వరకూ కొనసాగాలని వీరు భావిస్తున్నా బీసీసీఐ మాత్రం ఆ అవకాశం లేకుండా చేస్తున్నదని సమాచారం. వన్డే వరల్డ్ కప్ నాటికి ఫామ్‌ను కొనసాగిస్తూ, ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం ఈ ఇద్దరి ముందున్న ప్రధాన సవాల్ కాగా.. అంతకంటే ముందే ఆసీస్‌తో జరిగే వన్డే సిరీస్ తర్వాత దేశవాళీల్లోనూ ఆడాలని ఈ ఇద్దరికీ షరతు విధించినట్టు బోర్డు వర్గాల వినికిడి. డిసెంబర్‌లో విజయ్ హజారే ట్రోఫీ జరగాల్సి ఉంది. ఈ టోర్నీలో ఆడితేనే 'రోకో' భవిష్యత్తుకు గ్రీన్ సిగ్నల్ లభించనున్నట్టు సమాచారం. మరి ఈ దిగ్గజాలు దేశవాళీ ఆడతారా? లేదా? అన్నది ఆసక్తికరం!తొందరేం లేదు.రోకోపై వస్తున్న వార్తలపై బీసీసీఐ ప్రతినిధి ఒకరు స్పందిస్తూ.. 'ఒకవేళ వాళ్ల మనసులో ఏముందో బోర్డుకు (ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ ముందు చెప్పినట్టు) చెప్పాలి. ప్రస్తుతానికి భారత జట్టు దృక్కోణంలో టీమ్‌ఇండియా దృష్టంతా వచ్చే ఏడాది జరుగబోయే టీ20 ప్రపంచకప్ మీదే ఉంది. ఇప్పటికిప్పుడైతే మేం ఆసియా కప్ మీద దృష్టి సారించాం' అని తెలిపాడు. ఇప్పటికే ఈ ఇద్దరినీ టెస్టు జట్టులోంచి బీసీసీఐ బలవంతంగా పంపించిందన్న అపవాదును మూటగట్టుకున్న బోర్డు.. వన్డే కెరీర్‌ల విషయంలోనూ ఇలాగే వ్యవహరిస్తుందా? ఒకవేళ అలా చేస్తే వారి అభిమానుల ఆగ్రహాన్ని బీసీసీఐ చవి చూడక తప్పదని బోర్డు భావిస్తున్నది. మరి రోకో విషయంలో ఏం జరుగుతుందో తెలియాలంటే మరికొద్దిరోజులు వేచి చూడక తప్పదు.

# లాభాల్లో స్టాక్ మార్కెట్లు ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే




గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారాన్ని సానుకూలంగా ప్రారంభించాయి. గత వారం వరుస నష్టాలతో 80 వేల దిగువకు పడిపోయిన సెన్సెక్స్ ఈ రోజు మళ్లీ కోలుకుంది. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ మళ్లీ 80 వేల మార్క్‌ను దాటింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడం కాస్త సానుకాలాంశంగా కనిపిస్తోంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో ఉన్నాయిగత శుక్రవారం ముగింపు (79, 857)తో పోల్చుకుంటే సోమవారంవారం ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగబాకింది. పలు రంగాలు లాభాల్లో సాగుతున్నాయి. ప్రస్తుతం ఉదయం 10:150 గంటల సమయంలో సెన్సెక్స్ 196 పాయింట్ల లాభంతో 80, 054 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 61 పాయింట్ల లాభంతో 24, 425 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో భారత్ డైనమిక్స్, సోలార్ ఇండస్ట్రీస్, అశోక్ లేలాండ్, మాజగాన్ డాక్, టాటా మోటార్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, వోల్టాస్, పీఐ ఇండస్ట్రీస్, ఎల్‌ఐసీ ఇండియా షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 210 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 265 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.52గా ఉంది.

# జాతీయ క్రీడా పరిపాలన, యాంటీ డోపింగ్ బిల్లులకు లోక్‌సభ ఆమోదం




న్యూఢిల్లీ: జాతీయ క్రీడా పరిపాలనా బిల్లు, జాతీయ యాంటీ-డోపింగ్ సవరణ బిల్లులకు లోక్‌సభఆమోదం తెలిపింది. ఆ బిల్లులను క్రీడాశాఖ మంత్రి మన్సూక్ మాండవీయ ఇవాళ సభలో ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత క్రీడల్లో జరిగిన అతిపెద్ద సంస్కరణ జాతీయ క్రీడా పరిపాలన బిల్లు అని మంత్రి తెలిపారు. క్రీడాకారులు వైభవోపేతంగా వెలిగిపోవాలన్న ఉద్దేశంతో క్రీడా గవర్నెన్స్ బిల్లును తీసుకువచ్చినట్లు మంత్రి చెప్పారు. క్రీడా వ్యవహారాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే ఉద్దేశం కూడా ఉన్నట్లు ఆయన చెప్పారు.యాంటీ డోపింగ్ బిల్లు కూడా కొత్త చట్టమే అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న డోపింగ్ విధానాలను ఇది సమర్థిస్తుందన్నారు. పారదర్శకంగా డోపింగ్ చర్యలు చేపట్టే విధంగా చూడనున్నట్లు చెప్పారు. ఒకవైపు బిల్లుపై చర్చ కొత్త చట్టమే అనిజరుగుతుంటే.. విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. బీహార్‌లో జరిగిన సిర్ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ బిల్లును పాస్ చేశారు. రెండు క్రీడా బిల్లులు పాసైన తర్వాత తాత్కాలిక చైర్ సంధ్యా రే లోక్‌సభను సాయ ంత్రం 4 గంటల వరకు వాయిదా వేశారు.

# 6 సెషన్లలో రూ 18000 కోట్లు

**ఆగస్టులో ఎఫ్‌పీఐ నిధుల ఉపసంహరణ వెల్లువ**




**న్యూఢిల్లీ:** అమెరికా-ఇండియా వాణిజ్య ఉద్రిక్తతలు ఈక్విటీ మార్కెట్‌పై తీవ్ర ప్రభా వం చూపుతున్నాయి. వర్తమాన ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కార్పొరేట్ కంపెనీల ఫలితాలు కూడా నిరాశావహంగా ఉండ డం, ఫారెక్స్ మార్కెట్లో రూపాయి బలహీనత వంటి పరిణామాలు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లను (ఎఫ్‌పీఐ) నిధుల ఉపసంహరణకు పురిగొల్పుతున్నాయి. ఫలితంగా ఎఫ్‌పీఐలు ఆగస్టు నెలలో ఇంతవరకు అంటే కేవ లం ఆరు ట్రేడింగ్ సెషన్లలో రూ.18,000 కోట్ల మేరకు ఈక్విటీలను విక్రయించారు. దీంతో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు వారు తరలించుకుపోయిన నిధుల పరిమాణం రూ.1.13 లక్షల కోట్లకు చేరింది. డిపాజిటరీల వద్ద ఉన్న సమాచారం ప్రకారం జూలై నెలలో వారు నికరంగా రూ.17,741 కోట్లు తరలించుకుపోగా ఈ నెల 8వ తేదీ నాటికే నికరంగా రూ.17,924 కోట్లు ఉపసంహరించారు. మార్చి నుంచి జూన్ నెలల మధ్య కాలంలో వారు రూ.38,673 కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అయితే ప్రస్తుతం ఎఫ్‌పీఐల సెంటిమెంట్ చాలా బలహీనంగా ఉన్నదని, వారు ఏ మాత్రం రిస్క్ భరించే స్థితిలో లేరని ఏంజెల్‌వన్ సీనియర్ ఫండమెంటల్ అనలిస్ట్ వకర్ జావేద్ ఖాన్ అన్నారు. ప్రధానంగా భారతీయ ఉత్పత్తులపై అమెరికా రెండు దశల్లో 50% సుంకాలు విధించడం సెంటిమెంట్‌పై అధిక భారత్‌పే లిస్టింగ్ యోచన వాయిదాపబ్లిక్ ఇష్యూకి రావాలన్న ఆలోచనను భారత్ పే ప్రస్తుతానికి వాయిదా వేసుకుంది. మార్కెట్ పరిస్థితులు చక్కబడిన తర్వాత మాత్రమే లిస్టింగ్ చేయాలనుకుంటున్నట్టు తెలిపింది. ఈ లోగా అవసరం మేరకు ఇతర మార్గాల ద్వారా నిధులు సమీకరించాలని భావిస్తున్నట్టు కంపెనీ సీఈఓ నళిన్ నేగి చెప్పారు. తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను నిర్దేశిత సమయం కన్నా ముందుగానే సాధించామని ఆయన అన్నారు.19న రెండు ఐపీఓలషిప్పింగ్, లాజిస్టిక్ సొల్యూషన్లు అందించే శ్రీజి షిప్పింగ్ గ్లోబల్, సూపర్ మార్కెట్ చెయిన్ పటేల్ రిటైల్ ఈ నెల 19న (వచ్చే మంగళవారం) పబ్లిక్ ఇష్యూలు జారీ చేయనున్నాయి. 21న రెండు ఇష్యూలు ముగుస్తాయి. ఇష్యూలో షేర్ల ధర శ్రేణిని రెండు కంపెనీలు సోమవారం ప్రకటించనున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 44 పబ్లిక్ ఇష్యూలు జారీ అయ్యాయి. బ్లూస్టోన్ జువెలరీ, లైఫ్‌స్టైల్ ఇష్యూలు సోమవారం, ఆగ్రో ఆధారిత సంస్థ రీగల్ రీసోర్సెస్ ఇష్యూ మంగళవారం ప్రారంభం కానున్నాయి.

# మహిళల వన్డే ప్రపంచకప్ ట్రోఫీ ఆవిష్కరణటోర్నీ ఎప్పటి నుంచంటే




మరో 50 రోజుల్లో భారత్ వేదికగా మహిళ వన్డే క్రికెట్ ప్రపంచకప్ టోర్నీ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ముంబై లో 'ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్-2025 2025)' ట్రోఫీని ఆవిష్కరించారు. భారత లెజెండ్ క్రికెటర్స్ యువరాజ్ సింగ్ థాలీ రాజ్ తోపాటు ప్రస్తుత మహిళా క్రికెట్ స్టార్స్ హర్మన్ ప్రీత్ కౌర్ స్మృతి మందాన , జెమీమా రోడ్రిగ్స్ , ఐసీసీ సీఈవో సంజోగ్ గుప్తా ఈ ట్రోఫీ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఐసీసీ ఛైర్మన్‌జై షాట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.' ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్-2025' నుంచి సరిగ్గా 50 రోజుల్లో అంటే సెప్టెంబర్ 30న ప్రారంభం కానుంది. అయితే 2016 తర్వాత భారత్ మహిళల ఐసీసీ క్రికెట్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి. 2016లో భారత్‌లో మహిళల క్రికెట్ ప్రపంచకప్ జరిగింది. అదేవిధంగా అంతకు ముందు కూడా 1978, 1997, 2013లో భారత్ మహిళల క్రికెట్ ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇచ్చింది.

# ఎయిర్ ఇండియా ఫ్రీడమ్ సేల్ ఆఫర్




కొచ్చి: ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా.. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'ఫ్రీడమ్ సేల్' ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్ కింద దేశీయ, అంతర్జాతీయ సర్వీసుల్లో సుమారు 50 లక్షల సీట్లు అందుబాటులో ఉంటాయి. ధర దేశీయ నెట్‌వర్క్‌లో రూ.1,279బీ అంతర్జాతీయ నెట్‌వర్క్‌లో రూ.4279 ఉంటుం ది. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఈ ఆఫర్ కింద బుకింగ్స్ కొనసాగుతాయని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఆగస్టు 19 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 మధ్యలో ఈ టికెట్లపై ప్రయాణించే అవకాశం ఉంటుంది.

# నేను తింటుంటే అందరు అదోలా చూశారు చిరంజీవి సలహాలని పాటించానన్న ఉపాసన

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల నిత్యం ఏదో ఒక విషయంతో వార్తలలో నిలుస్తూనే ఉంటారు. ఫ్యామిలీని చూసుకుంటూ అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌లో సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ) వైస్ చైర్‌పర్సన్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు ఉపాసన. అదే సమయంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు కూడా పొందుతూ ఉంటుంది. ఇటీవలే తెలంగాణ స్పోర్ట్స్ హబ్‌కు ఆమెను కో ఛైర్మన్‌గా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో చిరంజీవి, రామ్ చరణ్ చాలా సంతోషించారు. ఉపాసన కొణిదెల ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన వ్యక్తిగత జీవితంతో పాటు ఫ్యామిలీకి సంబంధించిన విషయాలు అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూలో ఉపాసన మాట్లాడుతూ, పెళ్లి తర్వాత మెగా కుటుంబం సంప్రదాయాలపై తనకు ఎలా అవగాహన పెరిగిందో వివరించారు. సాధారణంగా చాలా మందికి పెరుగు చివర్లో తినే అలవాటు ఉంటుంది. కానీ నేను పెళ్లి తర్వాత తొలిసారి



లంచ్‌కి అందరితో కలిసి కూర్చుని తినేటప్పుడు, మొదట పెరుగు వేసుకుని తినడం మొదలు పెట్టాను. అప్పుడు అందరూ ఆశ్చర్యంగా నన్ను చూశారు. 'అలా ఎలా తినగలుగుతున్నావ్?' అని కూడా అడిగారు," అని అప్పటి విషయాలని గుర్తు చేసుకుంది ఉపాసన. మా మామయ్య (మెగాస్టార్ చిరంజీవి) పెరుగు చివర్లో తినాలి ఆరోగ్యపరంగా కూడా అది మంచిదని చెప్పారు. అప్పటి నుంచి నేను కూడా అదే పాటిస్తున్నాను అని తెలిపారు ఉపాసన. ప్రేమలో ఉన్నప్పుడు చరణ్ కు ఓ ప్రేమ పరీక్ష పెట్టినట్టు చెప్పుకొచ్చారు ఉపాసన. తాను నిజంగా తనని ప్రేమిస్తే హైదరాబాద్ లోని ఛార్మినార్ దగ్గర ఉన్న ఫేమస్ ఐస్ క్రీమ్ దగ్గరకు కి తీసుకెళ్లాలని ఓ పరీక్ష పెట్టగా, నిజంగానే తీసుకెళ్లాడు. అప్పుడు అందరు చరణ్‌ని గుర్తు పట్టి ఆయన మీద పడిపోయారు. ఇది నిజమైన లవ్ టెస్ట్ అని ఉపాసన పేర్కొంది. ఇక మాది మగధీర చిత్రంలో మాదిరి చేతులు తగలగానే షాక్ వచ్చే సినిమాటిక్‌లవ్‌స్టోరీ కాదు అని ఉపాసన పేర్కొంది.

# పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు'కి రూ.100 కోట్ల నష్టం

అగ్ర కథానాయకుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. జూలై 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం దారుణమైన గ్రాఫిక్స్.. పాత కథతో వచ్చి మిక్స్‌డ్ టాక్‌ను తెచ్చుకుంది. అయితే దాదాపు రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ.100 నష్టాలను చవిచూసినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్ సుమారు రూ. 200 కోట్లు కాగా.. దీనికి ఇప్పటివరకు వచ్చిన కలెక్షన్లు రూ.106 కోట్లు. దీంతో నిర్మాతలకు రూ.100 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఈ నష్టాల నేపథ్యంలోనే, సినిమా హక్కుల అమ్మకాలలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలుస్తోంది. ఈ విషయంపై చిత్రబృందంఇప్పటివరకుఅధికారికప్రకటన చేయలేదు.



# ఇండస్ట్రీలో ఆయనే నా గురువు ఆ స్టార్ హీరోని ఆకాశానికెత్తేసిన సమంత

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వడానికి రెడీగా ఉంది. ఏ మాయ చేశావే సినిమాతో ఇండస్ట్రీలోకి పరిచయం అయ్యింది సమంత. ఆ తర్వాత తక్కువ సమయంలోనే ఈ చిన్నది స్టార్‌గా మారిపోయింది. దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించి మెప్పించింది. తెలుగు, తమిళ్ భాషల్లో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. సమంత, నాగ చైతన్యను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా విడిపోయారు. ఇక విడిపోయిన తర్వాత సమంత, నాగ చైతన్య ఎవరి లైఫ్‌లో వారు బిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే సమంత మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇక ఇప్పుడు తిరిగి సినిమాల్లో నటించడానికి రెడీ అవుతుంది. ఇటీవలే నిర్మతగా మారి సినిమా చేసింది. శుభం అనే సినిమాతో నిర్మాతగా మారింది సామ్. అలాగే ఇప్పుడు తెలుగు, హిందీ, తమిళ్ లో సినిమాలు చేస్తుంది. ఇది కూడా చదవండి : నా తండ్రే నన్ను కొట్టి ఆ గాయాల పై కారం పూసేవాడు.. నోటికొచ్చినట్టు తిట్టేవాడుఇదిలా ఉంటే సమంత గతంలో చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు నెట్టింట మరోసారి వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ లో తనకు ఓ స్టార్ హీరో గురువు అని తెలిపింది సామ్. టాలీవుడ్ లో సమంత చాలా మంది స్టార్ హీరోల సరసన నటించింది. మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ ఇలా చాలా మంది స్టార్ హీరోలతో నటించింది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తోనూ సినిమా చేసింది సమంతఇది కూడా చదవండి : అలాంటి ో న్ చేసి ఇంటికెళ్లి ఏడ్చా.. ఇప్పటికీ బాధగానే ఉంది.. ఇన్నాళ్లకు అసలు విషయం బయట పెట్టిన సదపవన్ కళ్యాణ్‌తో అత్తారింటికి దారేది సినిమా చేసింది. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో పవన్ కు జోడీగా సామ్ నటించి మెప్పించింది. అలాగే గతంలో ఓ ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. ఈ చిత్రంలో పవన్ తో మంచి సాన్నిహిత్యం



ఏర్పడిందని సమంత తెలిపింది. అలాగే షూటింగ్ సమయంలో తీసిన ఓ ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. ఆ ఫోటోలో సమంతను పవన్ ఆశీర్వదిస్తూ కనిపించారు. దీని గురించి సమంత మాట్లాడుతూ.. పవన్ నా గురువుగారు అని చెప్పింది. స్విట్జర్లాండ్ లో షూటింగ్ జరుగుతున్నప్పుడు సరదాగా తీసిన ఫోటో అది అని.. పవన్ కళ్యాణ్ నటుడు కాకపోయి ఉంటే నాకు గురువుగా ఉండమని కోరేదాన్ని అంటూ సమంత తెలిపింది. అలాగే ఆయన ఎవరినైనా తిట్టాలంటే కూడా చాలా మర్యాదగా తిట్టే వారని సమంత చెప్పుకొచ్చింది. ఇప్పుడు ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పవన్ అభిమానులు సమంత కామెంట్స్ ను సోషల్ మీడియాలో మరోసారి వైరల్ చేస్తున్నారు.

# కట్టలు తెంచుకున్న ఎన్టీఆర్ ఆగ్రహం రామ్ చరణ్‌ని చూడంటూ ఫ్యాన్స్ రచ్చ

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ముఖ్య పాత్రల్లో నటించిన 'వార్ 2' సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో, యష్ రాజ్ ఫిలింస్ నిర్మించిన ఈ చిత్రం భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగు వెర్షన్ ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా, ఎన్టీఆర్ 25 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో గ్రాండ్ లెవల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. వేలాది మంది ఎన్టీఆర్ అభిమానులు భారీగా తరలిరావడంతో సందడి వాతావరణం కనిపించింది. ఈవెంట్‌ను నియంత్రించేందుకు దాదాపు 1200 మంది పోలీసులు విధుల్లో పాల్గొన్నారు. ఆదివారం రోజు అయినా కూడా ప్రభుత్వ సహకారంతో, పోలీసుల అండతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని నిర్మాత నాగవంశీ తెలిపారు. వేడుకలో బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ కూడా పాల్గొని అభిమానులను అలరించారు. "ఎన్టీఆర్ మీకు అన్నయ్య అయితే, నాకు తమ్ముడు," అంటూ స్టేజిపై మాట్లాడుతూ, "నేను రియల్ టైగర్‌తో నటించాను.. అతడు ఈ స్థాయిని తన ప్రతిభతో సాధించాడు!" అంటూ ఎన్టీఆర్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. అయితే ఈ వేడుకలో ఎన్టీఆర్ అభిమానుల రచ్చ తారాస్థాయికి చేరింది.



ఎన్టీఆర్ మాట్లాడుతున్నప్పుడు అభిమానులు గట్టిగా అరవడం, చొక్కాలు విప్పి గాల్లో ఊపడం, కేకలు వేయడం వంటివి చేశారు. ఫలితంగా, ఎన్టీఆర్ తన కోపాన్ని నయంత్రించలేకపోయారు. ఎన్టీఆర్ మాట్లాడేప్పు డు చాలా డిస్ట్రబ్ చేయడంతో అభిమానులను హెచ్చరిస్తూ.. తాను ఇక్కడి నుంచి వెళ్లిపోవడం ఒక్క సెకండ్ పడుతుందని హెచ్చరించారు. అభిమానుల వైపు సీరియస్ గా చూస్తూ%ౌ% "ఒక్క సెకండ్ పట్టదు.. మైక్ ఇచ్చి వెళ్లిపోతాను!"అంటూ ఫ్యాన్స్ ని హెచ్చరించారు. అనంతరం తన స్పీచ్ ని కొనసాగించారు. అయితే ఈ వీడియోతో రామ్ చరణ్ వీడియోని కంపేర్ చేస్తూ ఎన్టీఆర్‌ని ట్రోల్ చేస్తున్నారు. ఓ ఈవెంట్‌లో రామ్ చరణ్ మాట్లాడుతున్నప్పుడు కూడా డిస్ట్రబ్ చేస్తే ఆ సమయంలో చరణ్ థ్యాంక్యూ థ్యాంక్యూ అంటూ కిసెస్ ఇచ్చారే తప్ప అరవలేదని ఎన్టీఆర్‌కి వ్యతిరేఖంగా కామెంట్స్ చేస్తున్నారు. దీనికి జూనియర్ ఫ్యాన్స్ కూడా తమదైన శైలిలో కౌంటర్ ఇస్తున్నారు. ఇలా ఎన్టీఆర్, రామ్ చరణ్ ఫ్యాన్స్ మధ్య ట్విట్టర్ వార్ నడుస్తుంది.

# తెలుగు ఇండస్ట్రీని తరలించేందుకు కుట్రలు

తెలుగు ఇండస్ట్రీ తరలిపోతుందా..? ఎప్పుడో ఎన్టీఆర్-ఏఎన్నార్ జమానాలో చెన్నైలో వినిపించిన మాట..ఇప్పుడు హైదరాబాద్‌లో వినిపిస్తోంది. తెలుగు ఇండస్ట్రీ తెలుగు రాష్ట్రాలను వదలి ఎక్కడికిపోతుంది..ఎక్కడికి పోదు అన్నవాళ్లకూ డౌటు పుట్టేలా ఇప్పుడు ఫిల్మ్‌నగర్‌లో రగులుతున్న మాటలు..అనేక అనుమానాలకు తావిస్తోంది. ఒకరు అంటే ఏదో అనుకోవచ్చు. ఇంకొకరు అంటే ఏదో కోపంలో మాట్లాడాం అనుకోవచ్చు..కానీ ఒకరికి ఒకరు..ఇద్దరు, ముగ్గురు..నలుగురు ఇలా వన్ బై వన్ ఇండస్ట్రీ తరలించే కుట్ర జరుగుతోందంటూ మాట్లాడుతుంటే ఏమని అర్థం చేసుకోవాలి..అందుకు తగ్గట్టుగానే యాక్షన్ కూడా మొదలవుతుంటే..ఎలా చూడాలి..అన్న చర్చ ఇప్పుడు టాలీవుడ్‌లో వినిపిస్తోంది. కనిపిస్తోంది. వేతన పెంపు వివాదం ఇప్పుడు చినికి చినికి గాలివానగా మారింది. అది కాస్తా అటు ఇటు తిరిగి ఇండస్ట్రీ తరలిస్తారా అనే ప్రశ్నదాకా వెళ్లింది. ఈవివాదంలో అనేక ఆరోపణలు ఫెడరేషన్ సైడ్ నుంచి ఒక్కొక్కటిగా నిర్మాతలవైపు దూసుకొస్తున్నాయి.. అందులో ఒకటి ఫెడరేషన్‌ను చీల్చేలా కుట్రలు చేస్తున్నారని.. రెండోది ఇండస్ట్రీని తరలించేందుకు ప్లాన్ వేస్తున్నారని.. ఈ రెండూ టాలీవుడ్‌ను ఆందోళనపరిచే అంశాలే. అయితే మొదటిది కార్మిక సంఘాల ఆరోపణగా తీసుకున్నా..రెండోది మాత్రం తీవ్రంగా ఆలోచించాల్సిన విషయంగా చూస్తున్నారు సినీ




పండితులు. ఇండస్ట్రీని తరలించడం అంటే ఏపీకి తరలించడం. అక్కడ ఇండస్ట్రీ ఫ్రెండ్లీ వాతావరణం ఉందని..కొందరు నిర్మాతలు వాదిస్తున్నారని.. అందుకు ఇదే అనువైన సమయం అన్నట్లుగా పథక రచన వేస్తున్నారన్న వాదన కార్మిక సంఘాల నుంచి వినిపిస్తోంది. ఈసందర్భంగా మూడురోజుల కిందట పీపుల్స్ మీడియా సంస్థ అధినేత విశ్వప్రసాద్ మాట్లాడిన మాటలను కూడా గుర్తు చేస్తున్నారు కొందరు కార్మికులు. బ్లాక్‌మెయిలిం గ్‌కు దిగితే తాము ప్రత్యామ్నాయం చూసుకుంటామని అర్థం వచ్చేలా విశ్వప్రసాద్ మాట్లాడిన మాటలను క్నూడా ఇక్కడ కార్మికులు హైలెట్ చేస్తున్నారు. అంతేకాదు బయటి కార్మికులను తీసుకుని. .సొంత కార్మికుల పొట్ట కొట్టడం ఎంతవరకు న్యాయం అంటూ కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. కార్మికులను చెల్లాచెదురు చేసే కుట్ర జరుగుతోందని.. పక్కరాష్ట్రానికి ఇండస్ట్రీని తరలించేందుకు వ్యక్తం చేస్తున్నారు యూనియన్ నాయకులు. అంతేకాదు కొందరు సినీపరిశ్రమకు చెందిన కొందరు వ్యక్తులు ఏపీ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసేందుకు సమాయత్తమవుతు న్నారని తెలుస్తోంది. ఇలా వేతన వివాదం రోజు రోజుకూ ముదురుతోంది.

# బెట్టింగ్ యాప్ కేసు ఈడీ విచారణకు హాజరైన రానా.

బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ క్రమంలో ప్రముఖ నటుడు రానా నేడు ఈడీ ఎదుట విచారణకు హాజరయ్యాడు. రానాకు ఇప్పటికే అధికారులు నోటీసులు జారీ చేసి, అగ్రిమెంట్ కాపీలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు వంటి పత్రాలతో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ముందుగా షెడ్యూల్ ప్రకారం రానా జూలై 23న విచారణకు రావాల్సి ఉన్నా, షూటింగ్స్ కారణంగా సమయం ఇవ్వాలని ఆయన కోరారు. దీనిపై ఈడీ అధికారులు కొత్త తేదీని నిర్ణయించి, ఈ రోజే విచారణకు హాజరుకావాలని మళ్లీ నోటీసులు పంపించారు. కేసులో ఇప్పటికే పలువురు సినీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యుయెన్సర్లను అధికారులు విచారించారు. షెడ్యూల్ ప్రకారంఈరోజు నటి మంచు లక్ష్మి కూడా విచారణకు హాజరుకానున్నారు. అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు మొత్తం 29 మందిని లో చేర్చినట్లు సమాచారం. రానా, మంచు లక్ష్మి విచారణల అనంతరం, మరికొందరు సెలబ్రిటీలను ప్రశ్నించేందుకు ఈడీ అధికారులు సిద్ధమవుతున్నారు.



ఈ కేసులో మనీలాండరింగ్ జరిగిందా అనే కోణంలో కూడా ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది.

# జగపతి బాబు షోలో సందడి చేసిన నాగార్జున వాటికి సమాధానం మాత్రం చెప్పను



టాలీవుడ్‌లో ఇప్పుడు ట్రెండ్ మారింది. సినిమాల్లో నటించే స్టార్లు టీవీ, ఓటీటీ షోల హోస్టులుగా మారి ప్రేక్షకులని ఎంతగా అలరిస్తున్నారో మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పటికే చిరంజీవి, బాలయ్య, నాగార్జున వంటి వారు సందడి చేస్తుండగా, ఇప్పుడు ఈ జాబితాలో చేరారు జగపతి బాబు. హీరోగా ఎన్నో విజయవంతమైన సినిమాలు చేసిన ఆయన, రెండో ఇన్నింగ్స్‌లో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మళ్లీ మంచి గుర్తింపు పొందారు. ఇప్పుడు మరో కొత్త పాత్రలో హోస్ట్‌గా 'జయమ్ము నిశ్చయమ్మురా' అనే టాక్ షోతో ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నారు. ఈ షోలో ప్రముఖుల్ని ఇంటర్వ్యూకు ఆహ్వానిస్తూ, వారి జీవితంలో ఆసక్తికర ఘటనలు, భావోద్వేగాలు, అనుభూతులను చర్చించనున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794